# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 227 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 07 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-


# జగనన్న జైత్రయాత్ర..

## మేమంతా సిద్ధమంటూ కదలిన జనం




- నెల్లూరు జిల్లాలో అభిమాన తరంగం
- చింతరెడ్డి పాలెం నుంచి తొమ్మిదో రోజు బస్సుయాత్ర షురూ
- బస్సు వెంటే తండోపతండాలుగా ప్రజానీకం
- మహిళలు, వృద్ధులకు సీఎం పరామర్శ
- నీ వెంటే మేమంతా అంటూ జనం నీరాజనం
- అనారోగ్య పీడితుడికి భరోసా

**నెల్లూరు విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో 175కి 175 స్థానాలను గెలవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేమంతా సిద్ధం పేరిట చేపట్టన బస్సుయాత్ర నెల్లూరు జిల్లాలో %ా% సీఎం జగన్ జైత్రయాత్రలా సాగుతోంది. చింతరెడ్డిపాలెం నైట్ స్టే పాయింట్ నుంచి శనివారం ఉదయం సీఎం జగన్ యాత్ర ప్రారంభమైంది. అంతక ముందు నెల్లూరు జిల్లా ఎనిమిది అసెంబ్లీ, 1 పార్లమెంట్ స్థానంలో గెలవాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లా చింతరెడ్డిపాలెం స్టే పాయింట్ వద్ద 8 బై 8 టీషర్ట్ మీద సీఎం వైఎస్.జగన్ వైఎస్ఆర్‌సీపీ స్టాంప్‌ను వేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌ను నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావలి,

వివరాలు 2లో..





### మరో 2 రోజుల్లో సంపూర్ణ సూర్యగ్రహణం

వివరాలు 2లో..



### ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామ..

2లో

అనుచరులు ఆందోళన

# ఎన్నికల నిర్వహణ బాధ్యత... కలెక్టర్లు, ఎస్పీలదే..!


- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎం.కే మీనా
- విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్
- కోడ్ ఉల్లంఘనలపై తక్షణమే స్పందించాలని ఆదేశాలు
- నగదు జప్తు విషయంలో సాధారణ పౌరులను ఇబ్బంది పెట్టొద్దని సూచన



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలపైనే ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

వివరాలు 2లో..

# అమరావతిని చంపేశారు..!



- పల్నాడు జిల్లా క్రోసూరు ప్రజాగళం సభలో చంద్రబాబు
- రాబోయేది ఎన్డీయే ప్రభుత్వం అని ఉద్ఘాటన
- అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలని ప్రకటన
- ఒంటరిని అంటూనే జగన్ శవాలతో వస్తున్నాడని విమర్శలు
- రంకెల రాంబాబా.. ఆంబోతు రాంబాబా..! అంటూ మంత్రిపై విమర్శనాస్త్రాలు

**క్రోసూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతిని జగన్ నిలువునా చంపేశాడని టిడిపి అధినేత చంద్రబాబు మండిపడ్డారు. పల్నాడు జిల్లా క్రోసూరులో శనివారం నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. కుల మతాలు అవినీతి ఆరోపణల పేరుతో అమరావతి రాజధానిని చంపేసిన వ్యక్తిగా రాష్ట్ర చరిత్రలో జగన్ మిగిలిపోతారన్నారు. 'కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే. ఏపీ

వివరాలు 2లో..






## తెలుగు రాష్ట్రాల్లో రారెత్తిస్తున్న ఎండలు

### బయటకు రావొద్దని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక

వివరాలు 2లో..

## చేబ్రోలులో పవన్‌కల్యాణ్ నివాసం



**గొల్లప్రోలు విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గాన్ని స్వస్థలంగా మార్చుకుంటానని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆయన నివసించే భవనానికి తుదిమెరుగులు దిద్దుతున్నారు. చేబ్రోలు గ్రామానికి చెందిన ఓదూరి నాగేశ్వరరావు ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. పార్టీ కార్యకలాపాల నిర్వహణ, వసతికి అనువుగా ఉండడంతో దీన్ని ఎంపిక చేశారు.

**7 నుంచి పవన్ ఎన్నికల ప్రచారం పునఃప్రారంభం**


వారాహి విజయభేరి యాత్రలో భాగంగా

వివరాలు 2లో..

## ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

### ముగ్గురు మావోయిస్టుల మృతి

వివరాలు 2లో..



## అది మగతనం అనిపించుకోదు..

### పవన్ కల్యాణ్‌పై ముద్రగడ తీవ్ర ఆగ్రహం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీ, బీజేపీ పొత్తులో భాగంగా జనసేన పార్టీ 22 సీట్లు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే పవన్ తీసుకున్న ఈ సీట్లపై కాపు ఉద్యమ నేత, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్రగడ పద్మనాభం సెటైర్లు వేశారు. తీసుకున్న ఆ సీట్లను

వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## కొత్త పాట

ఎన్నికలల విహారంలో ఎన్నో కొత్తగా కనిపిస్తుంటారు, మరెన్నో కొత్తగా వినిపిస్తుంటాయి. ఏం చేస్తాం వినకతప్పదు. కలల విహారంలో కళల సోయగాలు కనకతప్పదు. ఎన్ని చివుళ్లు గొంతుదిగినా వసంత కాలాన కోయిల గొంతుమారదు.

ఎన్ని పండ్లు ముక్కు కొరికినా చిలుక పలుకూ మారదు. వేపపువ్వు చేదుమారదు. మామిడి పండు మధురమూ మారదు. సంధ్య ఎరుపు తరగదు. జాబిలి తెలుపు మలగదు. ఎందుకంటే ఇవి ప్రకృతి ధర్మ నియమాలు. కలుష రహిత గుణాలు. ఇక మారే గొంతు ఒక్క మనిషి సొంతమే. అదికూడా అవసరార్థమై నానా విధ విన్యాసాలకు పాల్పడే నాయకమన్యుల కొత్త గొంతులు వింతపాటలు వినిపిస్తుంటారు. కోరికలు నెరవేర్చుకునేందుకు కొత్త పాటలూ ఎత్తుకుంటారు. వసంతకాలం గనక కోయిలల తీయని గానాలతో పాటు, మనకు ఎన్నికల పుణ్యాన నాయకుల కొత్తపాటలూ చెవిన మోగుతున్నాయి. పాటలు హాయిగా అనిపించినా కొత్తపాటని, విని తరించినా ఏమీ ఫర్వాలేదు. కానీ పాటెందుకు మారిందో అందులోని మర్మమేమిటో తెలుసుకోలేకపోతే మోసపోతాం, మొసలి కన్నీటికి కరిగిపోతాం!

సార్వత్రిక ఎన్నికల వేల పదేండ్లుగా కడుపునిండా మింగించిన నాయకుడు, దాని రుచి ఇంకా జనానికి తెలియనట్టు తిరిగి చెబుతున్నాడు. మొన్న తమిళనాడుకు ప్రచారానికి వచ్చిన మోడీ తోడిరాగంలో కొత్త పాటను వినిపించాడు. పాపం ఛానెల్వాళు రికార్డు చేసి మరీ రిలే చేశారు. నాకు తమిళ భాషంటే ఎంతో ఇష్టం, నేను తమిళం నేర్చుకుంటా, ఐక్యరాజ్య సమితిలో తమిళంలో మాట్లాడతానని ప్రతిజ్ఞ చేశారు. అంతేకాదు ఇంతవరకు తమిళ భాషకు అన్యాయం జరిగిందని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తమిళభాష భారతదేశంలో ఉందన్న విషయాన్ని ప్రపంచానికి చెప్పలేక పోయాం. గర్వపడలేక పోయాం. రాజకీయాల వల్లే ఈ భాషను విస్తరించలేక పోయామని తెగ ఆవేదన చెందారు మన మోడీ గారు. ఇవి మొసలి కన్నీరులా ఉందని అంటే కాదని ఎవరైనా అనగలరా! ఈయనగారి పాలనలోనే, ఇంకా ఆ సంఘటనల జ్ఞాపకాలు పచ్చిపచ్చిగానే ఉన్నాయి. తమిళ ఉద్యోగులను హిందీలో మాట్లాడాలని ఒత్తిడి తెచ్చి భారతీయులు కాదా మీరని అవమానిం చిన వాళ్లు తమిళ భాష గొప్పతనాన్ని పొగడడమా! దేశం మొత్తంలో ఒకే మతం, ఒకే పన్ను, ఒకే భాష అనే నినాదాన్ని ఇస్తూ, హిందీ భాషని దక్షిణ భారతంపై బలవంతాన రుద్దే ప్రయత్నం చేసింది ఎవరు? దక్షిణాది ప్రాంతీయ భాషల ప్రాధాన్యతను గుర్తించ నిరాకరించింది ఎవరు? మోడీగారి ప్రభుత్వం కాదా! తమిళభాషా ఔన్నత్యాన్ని, దాని వారసత్వాన్ని పోరాడి నిలుపుకుంటున్నది అక్కడి తమిళ ప్రజలే. అక్కడే కాదు, కన్నడ, మళయాల, తెలుగు ప్రజలు కూడా హిందీ భాషాధిపత్య రాజకీయాలను తిప్పికొట్టారు. రాజకీయంగా ఉద్యమించారు కనుకనే భాషా సంస్కృతిని వారసత్వంగా నిలుపుకున్నారు. తమిళభాషా ఘన వారత్వాన్ని ప్రపంచమంతటా చెప్పుకోవాలనీ ప్రధాని సెలవిచ్చారు. భారతీయ భిన్న సాంస్కృతిక విలువలకు తిలోదకాలిస్తూ భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని తుంగలో తొక్కుతూ హిందూత్వ రాష్ట్రంగా ప్రకటించాలని ఉవ్విళ్లూరుతున్న వీరు వారసత్వం గురించి వల్లిస్తున్నారు. ఎంత విచిత్రం! ఇంకా ఏమన్నారు తెలుసా! 'ఇంకా నయం ఇడ్లీ, దోసెలను రాజకీయం చేయలేదు, చేసుంటే అవి తమిళనాడుకే పరిమితమయ్యేవి' అన్నారు. భిన్నమైన, ప్రాంతీయ ఆహారపు అలవాట్లను గౌరవించే గుణ సంపన్నత ఉన్న మనిషా ఈయన? భీఫ్ తింటున్నారని కొట్టి చంపే మూకకు నాయకుడిగా ఉండి, మాంసాహారులనే మంద బుద్ధులని ప్రచారం చేసే సన్యాసులకు వత్తాసు పలికే గొంతు ఆహారపు వారసత్వాన్నీ మాట్లాడటమా! ఎంత నిస్సిగ్గుతనం! ఏ ఎండకా గొడుగు పట్టే లక్షణమంటే ఇదే మరి!

అసలు మన అధినాయకుని కొత్త పాటకు కారణమేమో తెలుసు కోవటం చాలా అవసరం. ఉత్తర భారతంలో ఎట్లాగూ ఎన్నికల్లో సీట్లు తగ్గుతాయనేది స్పష్టమయిన విషయం. ఇక ఉన్నదొక్కటే ఆశ. గతం నుండి కాలు మోపనీయని దక్షిణాది, ముఖ్యంగా తమిళనాడులో కొన్నయినా సీట్లు పొందాలన్న ఆశ తప్ప మరేమీ కాదు. అందుకు తమిళ సెంటిమెంటును పండించే బృహత్ నాటకానికి నాందీ వచనం పలుకుతున్నారు మోడీగారు. భావోద్వేగాలను రెచ్చగొట్టటం వీరికి కొత్తేమీ కాదు కదా! అందుకే తమిళ భాష, ఇడ్లీ, దోశ గుర్తుకొచ్చాయి వీరికి, సాధారణంగా పరిపాలకులు పదేండ్లుగా ప్రజలకు ఏమిచేశానో ఎంత అభివృద్ధి చేశానో, చెప్పి ఓట్లడుగుతారు. అవేమీ లేవు గనక, సెంటిమెంటు నెత్తుకున్నది ఎన్నికల కోకిల. అంతేకాదు, కచ్చతీవు ద్వీపాన్నీ పదేండ్లుగా మాట్లాడని, పరిష్కరించని అంశాన్ని రాజకీయం చేసే పనికి పూనుకుంటున్నారు. దాని ద్వారా ఓట్లు దండుకోవాలనే ఆశ తప్ప ప్రజల మేలు కోరుకోవడమేమీ లేదు. తమిళనాడు ప్రభుత్వం, తమ ప్రజల కోసం చేసిన చట్టాలను, తమ గవర్నరు ద్వారా ఆమోదం పొందకుండా నిలుపుదల చేసిన తీరు ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కోర్టులు, వీరు తమ ప్రతినిధులుగా నియమించిన గవర్నర్లను తప్పుబడుతూనే ఉన్నారు. కేరళలోనూ అంతే చేస్తున్నారు. అయినా దక్షిణాది ప్రజల కోసం తెగ ఆవేదన చెందే నటనా, ఎత్తుకున్న పాటా ఎంత ఎబ్బెట్టుగా ఉందో జనం గమనిస్తూనే ఉన్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తెలుగు రాష్ట్రాల్లో రారెత్తిస్తున్న ఎండలు..



## బయటకు రావొద్దని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. నిప్పులు కొలిమిని తలపించేలా భానుడి తీవ్రత ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా మే రెండు, మూడు వారాల నుంచి నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు మొదటి వారం నుంచే నమోదవుతున్నాయి. అనేక చోట్ల వడగాడ్పులు, కొన్ని చోట్ల తీవ్ర వాడగాడ్పులు వీస్తుండడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. సాధారణంగా కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. రాయలసీమ, ఉత్తర కోస్తాలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాయలసీమలోని నంద్యాల, కర్నూలు, వైఎస్ఆర్, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తాలోని ప్రకాశం, పల్నాడు, ఏలూరు జిల్లాల్లో, ఉత్తర కోస్తాలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి. శుక్రవారం నంద్యాల జిల్లా అలమూరులో అత్యధికంగా 44.4 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. కర్నూలు జిల్లాలోని లద్దగిరిలో 44.2, వైఎస్ఆర్ జిల్లాలోని మద్దూరు, పల్నాడు జిల్లాలోని గురజాలలో 44.1 డిగ్రీలు, ప్రకాశం జిల్లాలోని తిప్పాయ పాలెంలో 44, శ్రీకాకుళం జిల్లాలోని జి సిగడాంలో 43.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లాలోని మాడుగులలో 43.7, చిత్తూరు జిల్లాలోని నింద్రలో 43.6, విజయనగరం జిల్లాలోన గుర్లలో 43.5, అన్నమయ్య జిల్లాలోని పెదమాండ్యంలో 43.4, తిరుపతి జిల్లాలోని ఎం నెల్లూరులో అత్యధికంగా 43, పల్నాడు జిల్లాలోని రెంటచింతలలో 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**తీవ్రం కానున్న ఎండలు**

రానున్న రెండు రోజుల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని విపత్తు నిర్వహణ సంస్థ, వాతావరణశాఖ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను హెచ్చరించాయి. ఆంధ్రప్రదేశ్లోని పార్వతీపురం మన్యం జిల్లాలో 46 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శుక్రవారం ఏపీలోని 94 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 159 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శనివారం 179 మండలాల్లో తీవ్ర వాడగాడ్పులు, 208 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని, ఆదివారం 44 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 193 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మరోవైపు ఈ నెల 8, 9 తేదీల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

**నిప్పులు కుంపటిగా తెలంగాణ**

గడిచిన మూడు రోజులు నుంచి ఎండ తీవ్రతతో తెలంగాణ నిప్పులు కుంపటిగా మారింది. శుక్రవారం నలుగు జిల్లాల్లో ఏకంగా 43.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో తొమ్మిది జిల్లాల్లో 43.4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ మినహా మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ రంగ హెచ్చరికలనను వాతావరణశాఖ జారీ చేసింది. వీటల్లో 40 నుంచి 45 డిగ్రీలు మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని తెలిపింది. ఖమ్మం జిల్లా తీవ్రమైన వేడితో మండుతోంది. సాధారణం కంటే అ?త్యధిక ఉష్ణోగ్రతలు ఇక్కడ నమోదవుతున్నాయి. శుక్రవారం 36.7 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా, 41.6 డిగ్రీలు నమోదైంది. రామగుండంలో సాధారణం కంటే 3.2 డిగ్రీలు, హైదరాబాద్, మహబూబ్నగర్, మెదక్, భద్రాచలంలో 2.7 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జనగామ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంది.

**బయటకు రావద్దు**

ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ఆరోగ్యశాఖ సూచించింది. రాష్ట్రంలో వడగాడ్పులు హెచ్చరికలు ఉన్నాయని, కాబట్టి మధ్యాహ్నం 12 గంటలు నుంచి మూడు గంటలు మధ్య బయటకు రావద్దని సూచించింది. ఎండ తీవ్రత నేపథ్యంలో దాహం వేసినా, వేయకపోయినా వీలైనంత వరకు ఎక్కువ నీటిని తీసుకోవాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ తాగాలి. ఇంట్లో తయారు చేసిన మజ్జిగ, నిమ్మరసం, లస్సీ, పండ్ల రసాలు తాగాలి. ప్రయాణ సమయంలో వెంట నీటిని తీసుకెళ్లాలి. పుచ్చకాయ, మస్క్ మెలోన్, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర, ఇతర స్థానికంగా లభించే పండ్లను, కూరగాయలను తీసుకోవాలి. సన్నని వదులుగా ఉండే వస్త్రాలను ధరించాలి. ఎండలో వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, టవల్ వంటివి ధరించాలి. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలి. బాగా వెంటిలేషన్, చల్లని ప్రదేశాల్లో ఉండాలి. పగటిపూట కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచాలి. శిశువులు, చిన్న పిల్లలు, ఆరు బయట పని చేసే వ్యక్తులు, గర్భిణీలు, మానసిక అనారోగ్యంతో బాధపడే వ్యకక్తులు, శారీర అనారోగ్యంతో ఉండే రోగులు, గుండె జబ్బులు, అధిక రక్తపోటుతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఆల్కహాల్, టీ, కాఫీ, బయటి శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని తీసుకోకూడదు. పాచిపోయిన ఆహారం జోలికి వెళ్లవద్దు. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలు, పెంపుడు జంతువులను వదిలివేయవదద్దు. ప్రమాద సంకేతాలు ఉంటే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల నుంచి వైద్య సహాయం పొందాలి. గందరగోళం, చిరాకు, ఆందోళన, అటాక్సి, మూర్ఛ, కోమా వంటి పరిస్థితులు ఉంటే వైద్యులను సంప్రదించాలి.

**తెలంగాణకు చల్లని కబురు**

ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. ఆదివారం నుంచి తెలంగాణలో మూడు రోజలపాటు ఉరుముల, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. సోమవారం ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాలలతో వానడలు పడతాయని ఎల్లో అలెర్టు జారీ చేసింది. ఈ నెల ఏడు, ఎనిమిది తేదీల్లో తూర్పు మధ్య ప్రదేశ్, విదర్భ, ఛత్తీస్గఢ్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామ..

## అనుచరులు ఆందోళన



**పాలకొల్లు, విశ్వం వాయిస్ న్యూస్ :** నరసాపురం సిట్టింగ్ ఎంపీ రఘురామ కృష్ణ రాజు శుక్రవారం టీడీపీ పార్టీలో చేరగా నేడు ఆయనకు టికెట్ కన్ఫార్మ్ అయింది. రఘురామ కృష్ణ రాజుకు ఉండి ఎమ్మెల్యే టికెట్ ఖరారు అయింది. ఈ మేరకు పాలకొల్లు సమావేశంలో చంద్రబాబు ప్రకటించారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజు అనుచరులు ఆందోళన చేపట్టారు. చంద్రబాబు బయటకు రాకుండా.. హాలు ముందు బైఠాయించి రామరాజు అనుచరులు ఆందోళనకు దిగారు. చంద్రబాబు తమ నేతకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ఉండి అభ్యర్థి రామరాజు వర్గీయులు అరగంటకు పైగా నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. తరువాత ఎమ్మెల్యే రామరాజు మీడియాతో మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు తమ కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీశాయని దీంతో వారు ధర్నాకు పూనుకున్నట్లు చెప్పారు. తాను పార్టీ అధినేత చంద్రబాబు మాట శిరసావహిస్తానని అలాగే కార్యకర్తల మాటకు విలువ ఇవ్వవలసిన అవసరం కూడా ఉందన్నారు. దీంతో హాలు వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు.

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టుల మృతి

**తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దులో ఘటన**

**పోలీసులు కూంబింగ్ చేస్తుండగా తారసపడిన మావోయిస్టులు**

**ఏకే 47, మూడు తుపాకులు, పేలుడు పదార్థాలు స్వాధీనం**



**చత్తీస్‌గఢ్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా కర్రిగుట్టలు-చత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఎదురుపడడంతో తప్పించుకునే ప్రయత్నంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. ప్రతిగా పోలీసులు ఎదురుకాల్పులు ప్రారంభించారు. కాల్పులు ఆగిన తర్వాత పోలీసులు ఆ ప్రాంతంలో గాలించగా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఏకే 47తోపాటు మూడు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. గత సోమవారం చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు.

# జగనన్న జైత్రయాత్ర..

సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. పలువురు పార్టీ నేతలు, సీనియర్ కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న సీఎం వైఎస్.జగన్ దిశా నిర్దేశం చేశారు. భగత్‌సింగ్ కాలనీ చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్ బస్సుయాత్ర జాతీయరహదారిపైకి చేరుకోగా భారీ సంఖ్యలో మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ బస్సు యాత్ర కోవూరు నియోజకవర్గం పడుగుపాడు చేరుకోగ, మేమంతా సిద్ధం అంటూ జాతీయరహదారిపై తండోపతండాలుగా జనం తరలివచ్చారు. గుమ్మడికాయలతో దిష్టితీసి సీఎం వైఎస్.జగన్‌కి స్వాగతం పలికారు. నెల్లూరు జిల్లాలో ఊరూరా జనం తరలి వచ్చి జగన్ మాటల కోసం ఎదురు చూశారు. చిరునవ్వులతో జనాన్ని పలకరిస్తూ.. పరామర్శిస్తూ జగన్ బస్సుయాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి , వైసీపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

**చలించిన సీఎం**

నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కుమ్మరకొండూరుకు చెందిన 20 ఏళ్ల దర్శిగుంట జయకృష్ణ 15 ఏళ్లుగా ఎదుగుదల లేక, నడక రాక అంతుపట్టని వ్యాధితో మంచానికే పరిమితం అయ్యాడు. తల్లి రాణమ్మ ఇంత వరకూ లక్షలు ఖర్చు చేసినా, ఆసుపత్రులు తిప్పినా ఫలితం లేకపోయింది. భర్తను కూడా పోగొట్టుకుని, కొడుకు వైద్యం కోసం ఇక ఖర్చు చేయలేని పరిస్థితిలో %ూా% ఆర్థిక సాయం కోసం సీఎం వైఎస్ జగన్ కు విజ్ఞప్తి చేసింది. జయకృష్ణ పరిస్థితి చూసి చలించిన సీఎం ఆమెకు భరోసా కల్పించారు. జయకృష్ణ చికిత్సకు అవసరమైన సాయం అందించాలని ఆరోగ్యశ్రీ అధికారులను ఆదేశించారు.

# ఎన్నికల నిర్వహణ బాధ్యత... కలెక్టర్లు, ఎస్పీలదే..!

పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే అంశాలతో పాటు ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటు వంటి హింసకు, రీపోలింగ్ కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గోవా, హర్యానా నుండి అక్రమంగా లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలని, వ్యాపారులు, సాదారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగువేయాలని, వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకై రాష్ట్రమంతా ఒకే విదానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్.ఓ.పి.ని రూపొందించనున్నట్లు తెలిపారు.

**ఇంటింటి ప్రచారానికి రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరి..**

రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి ప్రచారానికై ముందస్తుగా పొందాల్సిన అనుమతి విషయంలో తగిన వివరణకై భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపడమైనదని, అయితే ఈ అంశంలో తగిన వివరణ అందేలోపు ఇంటింటి ప్రచారానికి సంబందించి ముందస్తు సమాచారాన్ని సంబందిత ఆర్.ఓ.కు, సంబందిత పోలీస్ స్టేషన్ కు ఇస్తే చాలనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకును నియమించిందని, వీరే ఎన్నికల సంఘానిక కళ్లు, చెవులు వంటి వారని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పనిచేస్తుంటారన్నారు. ప్రత్యేక సాధారణ పరిశీలకులు, ప్రత్యేక వ్యయ పరిశీలకు ఇప్పటికే రాష్ట్రావని వచ్చి పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో వీరు సంతృప్తి చెందేలా చూసుకోవాలన్నారు.

**కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు..**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు. తదుపరి చర్యల కోసం తగు ఆదేశాలు జారీ చేయాలని తమ కార్యాలయం నివేదిక పంపొద్దని స్పష్టంగా సూచించారు.

వీడియో కాన్ఫరెన్సు ముగింపు సందర్భంగా రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి, లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి శంఖ్రబ్రత్ బాగ్చీ మాట్లాడుతూ ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా రాష్ట్ర పర్యటన సందర్భంగా చేసిన పలు సూచలను డి.ఇ.ఓ.లకు, ఎస్పీలకు వివరించారు. రూ.10 లక్షలకు పైబడి జప్తుచేయబడిన నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువుల సమచారాన్ని ఎప్పటి కప్పుడు ఐ.టి. అధికారులకు తెలియపర్చాలన్నారు. ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీల నోడల్ అధికారులతో తరచుగా సమావేశమై గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై నిఘాను పటిష్టపర్చాలన్నారు. లిక్కర్, డ్రగ్స్ రవాణా చేసే కింగ్ పిన్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ ల్లో కూడా నిఘాను మరింత పటిష్టపర్చాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లతో పాటు జాయింట్ సీఈఓ ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈఓ కె.విశ్వేశ్వరరావు, అసిస్టెంట్ సీఈవో తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిని చంపేశారు..!

ప్రయోజనాల కోసం పార్టీతో పొత్తు పెట్టుకున్నాం అన్నారు. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలన్నారు. గంజాయి ఉంటే చాలు అనుకుంటే జగన్ అధికారంలో ఉండాలన్నారు . టీడీపీ, జేనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటు చేస్తామని' హామీ ఇచ్చారు. 'రాముడు దేవుడు అయినప్పటికీ వానర సైన్యంతో కలిసి రావణాసురుడిపై పోరాడారు. ఏపీలోనూ అలాగే అంతం చేసేందుకు బీజేపీతో కలిశాం. ముస్లింలు, బాలికలు, మహిళల్ని వైసీపీ నేతలు వేధించారు. 2014- 18 సమయంలో ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? వారికి మేం అండగా నిలిచాం. అధికారంలోకి వచ్చినా 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తాం. ఏపీలో జాబు రావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. యువత కంటే నా ఆలోచనలు చాలా ముందుంటాయి. అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తాం. సంపద సృష్టించి పేదలకు పంచుతాం. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థను నేనే తీసుకొచ్చా. వేధింపులతో అమర రాజా కంపెనీ తెలంగాణకు వెళ్లింది. సూపర్ సిక్స్ తో మీ జీవితాల్లో మార్పు తీసుకొస్తాం అని చంద్రబాబు చెప్పారు..

**ఏమి రాంబాబు... రంకెల రాంబాబా.... ఆంబోతు రాంబాబా...?**

ఇక్కడో మంత్రి ఉన్నాడు... ఉన్నాడు కదా! ఏమి రాంబాబు...? రంకెల రాంబాబా... ఆంబోతు రాంబాబా...? మంత్రి అంటే ఏంటో అతడికి అర్థం తెలుసా? నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేశాడా? ఒక్క సిమెంట్ రోడ్డు

# చేబ్రోలులో పవన్‌కల్యాణ్ నివాసం

ఈనెల 7న అనకాపల్లి, 8న ఎలమంచిలి శాసనసభ నియోజకవర్గాల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటించనున్నట్లు పార్టీ కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉగాది పర్వదినం సందర్భంగా 9న పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించనున్న వేడుకల్లో పవన్ పాల్గొననున్నారు. జ్వరం కారణంగా రెండ్రోజుల క్రితం ప్రచారానికి తాత్కాలిక విరామం ప్రకటించిన ఆయన.. ఆదివారం నుంచి యథావిధిగా తదుపరి పర్యటనకు సిద్ధమవుతున్నారు. నెల్లిమర్ల, విశాఖ దక్షిణం, పెందుర్తి నియోజకవర్గాల్లో పర్యటన షెడ్యూల్‌ను త్వరలోనే ఖరారు చేయనున్నారు.

# అది మగతనం అనిపించుకోదు..


కూడా త్యాగం చేసి జనసేన ప్యాకప్ చేస్తే తాగశీలిగా పవన్‌కు పేరు వస్తుందని ఎద్దేవా చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో వైసీపీ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీఎం జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమాన్ని ఎందుకు ఆపేశారన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు ఈ సందర్భంగా ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పవన్ ఏ మడుగులో దాక్కున్నారని ప్రశ్నించారు. నారా లోకేశ్‌తో పాదయాత్ర చేయింది పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయడానికి కాదన్నారు. చాటుమాటున ఉండి తనపై విమర్శలు చేయడం మగతనం అనిపించుకోదన్నారు. క్లబ్బులు నడిపే వ్యక్తులతో తనను తిట్టిస్తున్నారని, దమ్ముంటే ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడాలని ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు.

# మరో 2 రోజుల్లో సంపూర్ణ సూర్యగ్రహణం

**మెక్సికో, అమెరికా, కెనడా మీదుగా నార్త్ అమెరికాను దాటనున్న సూర్య గ్రహణం**

**భారత్ సహా ఆసియాలో మాత్రం కంటికి కనిపించదు**

**లైవ్ స్ట్రీమింగ్ చేయనున్న నాసా**



ఈ ఏడాది ఏప్రిల్ 8న అంటే మరో రెండ్రోజుల్లో సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించనుంది. మెక్సికో, అమెరికా, కెనడా మీదుగా నార్త్ అమెరికాను దాటుతూ గ్రహణం సంపూర్ణంగా కనిపించనుంది. కొన్ని కరీబియన్ దేశాలు, మెక్సికో, స్పెయిన్, వెనెజువెలా, కొలంబియా, యూకే, ఐర్లాండ్, పోర్చుగల్, ఐస్ ల్యాండ్ దేశాల్లో పాక్షికంగా గ్రహణం దర్శనమివ్వనుంది. నాసా లెక్కల ప్రకారం మెక్సికోలో ముందుగా గ్రహణం 11:07 గంటలకు (పీడీటీ కాలమానం)కి కనిపిస్తుంది. ఆ తర్వాత మైన్ వద్ద సుమారు 01:30 గంటలకు (పీడీటీ) ముగుస్తుంది. ఇండియన్ స్టాండర్డ్ టైం (ఐఎస్టీ) ప్రకారం భారత్ లో 8వ తేదీ రాత్రి 9:12 గంటలకు మొదలై అర్ధరాత్రి దాటాక 02:22 గంటలకు ముగుస్తుంది. కానీ భారత్ సహా ఆసియా ఖండంలో మాత్రం నేరుగా కంటికి కనిపించదు. నాసాతో పాటు టెక్సాస్ లోని మెక్ డొనాల్డ్ అబ్జర్వేటరీ సూర్యగ్రహణాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేయనుంది.

**గ్రహణం... అపోహలు!**

గ్రహణ సమయంలో నెగెటివ్ వైబ్రేషన్స్ ఉంటాయని.. అప్పుడు ఆహారం తింటే కల్తీ అవుతుందని పబ్లిక్ నమ్ముతున్నారు. కానీ గ్రహణ సమయంలో కొంత ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదని స్టడీస్ చెబుతున్నాయి. చాలా మంది గ్రహణం విడిచాక మిగిలిన ఆహారాన్ని పడేస్తారు. నాసా చెప్పే దాని ప్రకారం... గ్రహణం వేళ ఏర్పడే రేడియేషన్ ఆహారంపై ప్రభావం చూపుతుంది. ఇంట్లోని ఉప్పు, పప్పులపైనా, పంట పొలాలపై కూడా ఈ ప్రభావం ఉంటుందట.333

# ప్రభుత్వ కార్యాలయాల్లో "ఓ ఆర్ ఎస్ కోర్నెస్" ఏర్పాటు

**ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రత్తలు పాటిద్దాం**
**మండల ప్రాథమిక ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ ఎం దుర్గాదేవి**



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుచున్నందున జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ ఎం దుర్గాదేవి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలలోనూ, ప్రధానంగా ఎంపీడీవో కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద "ఓ ఆర్ ఎస్ కోర్నెస్ "ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి, ఈ ఓ పి ఆర్ డి, ఏవో, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులకు ఓఆర్ఎస్ ఉపయోగాలు గురించి దాన్ని ఎలా వాడాలి అనే అంశాల గురించి తెలియజేశారు, ఒక లీటర్ నీటిలో ఒక ప్యాకెట్ పౌడర్ కలిపి అదే రోజు ఎండ వేడిమికి గురైన డిహైడ్రేషన్ కలిగిన వ్యక్తులు తీసుకోవాలని తెలియజేసరు, వృద్ధులు, పెద్దలు ఇంటి నుండి బయటకు వెళ్ళవలసి వస్తే ఉదయం 11 లోపు పనులు పూర్తి పూర్తిచేసుకుని ఇంటికి తిరిగి రావాలని లేకపోతే సాయంత్రం నాలుగు తర్వాత వెళ్లాలని, బయటికి వెళ్లినప్పుడు తెల్లని పాలసాటి కాటన్ వస్త్రం ధరించడం, తలకు టోపీ లేదా రోమాలు చుట్టుకోవడం మంచిదని ఈ నియమాలు పాటించడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా ఈ వేసవికాలం మంచి ఆరోగ్యంతో ఉండొచ్చని తెలియజేశారు అలాగే ప్రజల సౌకర్యార్థం జనాలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించిన రూరల్ బిజెపి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమండ్రి రూరల్ మండలం సాటిలైట్ సిటీ బి బ్లాక్ అటల్ గార్డేన్ లో రూరల్ బిజెపి అధ్యక్షులు ఎన్.వి.బి.ఎన్.ఆచారి. ఆద్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలపడమే ప్రధాన గేయంగా ఆవిర్భవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని,నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లేస్ట్, అనే గొప్ప నినాదంతో ఈ పార్టీ లో సభ్యులుగా ఉన్నందుకు గర్వంగా ఉంది అని అన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు కరుటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏకాత్మ మానవతావాదం మరియు అంత్యోదయ సిద్ధాంతాన్ని అనుసరించి పార్టీ ఆవిర్భావం చేశారని వారి ఆశయాల సాధనకు అందరూ కలిసి క్రుషి చేసి దేశ సార్వభౌమాధికారానికై పని చేయాలని అన్నారు జిల్లా బీజేపీ సెక్రటరీ తనుబుద్ధి సూర్య భాస్కరరావు మాట్లాడుతూ పార్టీ ప్రారంబించిన సమయంలో అలనాటి నాయకుల త్యాగాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యానాపు ఏసు,ముద్రగడ సూర్యచంద్ర మోహన్, మట్టా నాగబాబు, డాక్టర్ మూర్తి, ధనాల రామలక్ష్మి,తాడి కోటేశ్వరరావు బి.వి.రామారావు, మజ్జి సాయి, పి.గాంధీ, కొత్తపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# నా కేసు విషయంలో వైసిపికి సంబంధం లేదు...



**సీతానగరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

సీతానగరంలో శిరోముండనం కేసులో వైసిపికి ఎలాంటి సంబంధం లేదని,తనకు ఒక వ్యక్తికీ జరిగిన సంభాషణ ఫలితంగా ఈ ఘటన చోటుచేసుకుందని శిరోముండనం కేసులో బాధితుడు ప్రసాద్ ప్రకటించారు.కేవలం ఈ ఘటనను వైసిపికి పులిమి లబ్ధి పొందాలని రాజాకు,గణేష్ కు చెడ్డపేరు ఆపాదించాలని కొంతమంది చూసారని ఆయన అన్నారు.తర్వాత వాస్తవాలు గమనిస్తే వీరి ప్రమేయంగానీ, వైసిపి ప్రమేయం గానీ లేదని గ్రహించానని ప్రసాద్ అన్నారు. నిజానికి తనకు న్యాయం చేయాలని రాజా,గణేష్ చూసారని తెలిపారు. నిజానికి దళితులకు న్యాయం చేయాలంటే జక్కంపూడి కుటుంబం వల్లే సాధ్యమని ఆయన చెప్పారు. రాజా,గణేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదరించండి.. అండగా ఉంటా!

## - మీ దీవెనలే మహద్భాగ్యం - ఉప్పలంక, శివారు మొండి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను మరో సారి పోటీ చేస్తున్నానని, తనను ఆదరిస్తే అందరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలంక, శివారు మొండి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యానగుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, కాకినాడపార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ను గెలిపించి, తద్వారా జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కన్నబాబు ఓటర్లను అభ్యర్థించారు. కన్నబాబు మాట్లాడుతూ ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలందించిన జగనన్నను మరోసారి సీఎం చేసుకుంటేనే పేదల బతుకులు మారతాయని లేకుంటే అంధకారం అవుతుందన్నారు. గత అయిదేళ్లుగా గ్రామంలో సచివాలయ, వెల్ నస్, ఆర్ బీకే వంటి భవనాలు నిర్మించామని, రోడ్లు, డ్రెయిన్లు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మించి, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. 370 మందికి ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. డీబీటీ, నాన్ బీటీ ద్వారా రూ 24.05 కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. గ్రామంలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి, ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికుటుంబాలను ఆదుకునేందుకు సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయమందించడం జరిగిందన్నారు. ఇటీవల సముద్రంలోకి వేటకెళ్లినప్పుడు 5 నావలు దెబ్బతిన్నాయని మత్స్యకారులు తెలుపగా ఎన్నికల అయినతర్వాత ఆయా బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కన్నబాబు తెలిపారు. ఉప్పలంకలో ఆంజనేయస్వామికి, రామాలయంలో, గ్రామదేవత ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కన్నబాబుకి గ్రామసర్పంచ్ బొమ్మిడి నయోమి, ఎంపీటీసీ కాలాడి కామేశ్వరరావు, వైఎస్సార్సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు బొమ్మిడి సతీష్, మాజీ సర్పంచ్ బొమ్మిడి శ్రీనివాస్ తదితరులు మహిళలతో కల్సి ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున కర్పూర హారతులు సమర్పించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, సర్పంచ్లు సాదే ఆశాజ్యోతి, వెలుగుబంటి సీతారామరాఘవ, వాసంశెట్టి రామారావు, మండల జేఏస్సీ కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కోట వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె. సీతామహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే సత్తిబాబు, పబ్బినీడి పాపారావు, వనుం గంగరాజు, జొన్నలగడ్డ కృష్ణమూర్తి, మారెళ్ల వెంకటరమణ, సాదే లోహిదాస్, అప్పనపల్లి పెద్ద, మూరా అవినాష్, తారకేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

# 89 వారమూ నిర్విఘ్నంగా సాగిన అన్నదానం

## వారం... వారం.... ఆదరణ ఉన్నంత వరకూ...



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు కలిపి పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 89 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 2 గంటల మధ్య మొత్తం 650 మందికి అన్న పానీయ సదుపాయాన్ని కల్పించారు. భారీగా ఎండలు కాస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ అన్నదాన సేవా కార్యక్రమంలో పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లంకిషోర్, బాబురావు, అల్లం శ్రీను, రవి, నక్కా మణికంఠ, బొత్స శ్రీకాంత్, పోట్నూరి గణేష్, ఇప్పర్తి శ్రీను, జ్యోతుల నాని తదితరులు ఆహార వడ్డనలో తమ సేవలను అందించారు. వీరిని జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులైన వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

# కొనసాగుతున్న వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



**కొత్తపేట ఏప్రియల్ 6. విశ్వం వాయిస్ న్యూస్.**

జగనన్నను, జగ్గిరెడ్డి అన్నను గెలిపించుకోవడమే మా ధ్యేయం అంటూ కొత్తపేట మండలం గంటి గ్రామంలో 26 మంది వాలంటీర్లు, ఆత్రేయపురం మండలం నార్కేడ్ మిల్లి గ్రామానికి చెందిన మొత్తం 18 మంది వాలంటీర్లు, ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన 23 మంది వాలంటీర్లు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డిని కలిసి, చిర్ల గెలుపు కోసం, జగనన్న గెలుపుకోసం కృషిచేస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా ప్రతీ పథకం ఇంటి వద్దకే అందించామని, ఉన్నత వర్గాల వారికి కూడా ప్రభుత్వ కార్యాలయాలలో ఏ విధమైన అవసరం ఉన్నా సహాయపడ్డామని,వై.యస్.ఆర్. పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే ఉదయాన్నే అందించేవారిమని, చంద్రబాబునాయుడు సూచనలతో ఒక సంస్థ చేసిన పిర్యాదు వలన నేడు వై.యస్.ఆర్. పెన్షన్ కానుక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారని, మమ్మల్ని మీరేం చెయ్యలేరు ఎలక్షన్ కోడ్ ఉండగా అని బెదిరించిన కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు రాజీనామా చేసి ప్రజలలోకి వెళ్ళి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చిర్ల జగ్గిరెడ్డి గెలుపుకు, జగనన్న గెలుపుకు కృషి చేస్తామని, వాళ్ళ గెలుపును ఇంక ఎవరు అడ్డుకోలేరని అన్నారు. నియోజకవర్గంలో మరింతమంది రాజీనామాలు చేయనున్నారు, పొత్తు పార్టీలు తుడిచిపెట్టుకుపోనున్నాయని అన్నారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేసి, ఇప్పుడు మా గెలుపుకు కృషి చెయ్యడానికి సిద్ధం అయిన వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియచేశారు.వారి వెంట గంటి గ్రామ సర్పంచ్ సాగి బంగారాజు, పి ఎ సి యస్ ప్రెసిడెంట్ మట్టపర్తి వెంకటరావు, ఎంపీటీసీ ముల్లా జనార్దన్, గ్రామ శాఖ అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణ రాజు, మరియు గంటి గ్రామ నాయకులు, కార్యకర్తలు, నార్కేడ్ మిల్లి సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల శివరామకృష్ణ, ఎంపీటీసీ పాలా చిన వెంకటరమణ.పెనికేరు సర్పంచ్ జార్జిబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు జిత్తుగ శ్రీను, ఎంపీటీసీ వెంకట రమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ బహూకరించిన నమస్తే అన్నా వెజిటబుల్స్"



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ యువజన సంఘం సభ్యులకు ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి - రావికంపాడు రోడ్డులోని "నమస్తే అన్నా వెజిటబుల్స్" దుకాణం యజమాని జ్యోతుల సురేష్ శనివారం బహూకరించారు. తమకు క్రికెట్ కిట్ ను సమకూర్చమని యువజనుల అభ్యర్ధన మేరకు జ్యోతుల సురేష్ తన స్వంత నిధులతో ఈ క్రికెట్ కిట్టును సమకూర్చారు. అయితే ఈ కిట్టు గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో "నమస్తే అన్నా వెజిటబుల్స్" దుకాణ యజమాని జ్యోతుల సురేష్ తరపున యువజనులకు జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు బహుకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు యువకులను, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... యువకులు క్రీడలు పట్ల మక్కువ కల్గి, మంచి గుర్తింపు సాధించి, మీకు జన్మనిచ్చిన తల్లి దండ్రులకు, మీరు జన్మించిన దుర్గాడ గ్రామానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వట్టూరి శ్రీను, మంతెన గణేష్, సకినాల లచ్చబాబు, కొప్పుల చక్రధర్, ఇంటి తమ్మారావు, కొసిరెడ్డి ఆదినారాయణ, యువ క్రీడాకారులు సిహెచ్.నాగేశ్వరుడు, ఎన్ గణపతి, ఎన్ గనిబాబు, వి.శ్రీను, వి.సిద్దేశ్వరుడు, సిహెచ్.రమణ, నాగబాబు, జీవీఎంఎస్ హరీష్, ఆర్.ప్రసాద్, వీ.రమేష్, కోలా నాని తదితరులు పాల్గొన్నారు.

# మండపేటలో మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్



**విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా మండపేట కలువపువ్వు సెంటర్ దగ్గరలో మోటార్ సైకిల్ దొగతనం జరిగిందని పిర్యాదు మేరకు కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ మరియు ఖాదర్ బాషా ఐపిఎస్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం ఎస్ డి పి ఓ రామకృష్ణ ఆధ్వర్యంలో మండపేట సిఐ అఖిల్ జామ,ఎస్ఐ హరికోట శాస్త్రి,కానిస్టేబుల్ సతీష్,రమేష్ లు ఒక బృందంగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగలు కోసం గాలించి మండపేట బైపాస్ సంగం కాలనీ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ముచ్చకర్ల ప్రసాద్, ముక్క అప్పారావు, బూరుకట్ల కాటమ స్వామి అనే ముగ్గురుని అదుపులోకి తీసుకుని విచారించాగా 5లక్షలు విలువగల 6 మోటార్ సైకిల్ ను స్వాదినం చేయనుకున్నారు.దొంగలించిన మోటార్ సైకిల్ లను మండపేట టౌన్ గొల్లలపుంతలో టైడ్కో ఇల్లు వెనక భాగంలో దాచివుంచినట్లు విచారణలో ముద్దయిలు సమాచారం ఇచ్చారు.ఈజీ మని కోసం,వ్యసనాలకు బానిసలుగా మరి మోటార్ సైకిల్ లను దొంగలించినట్లు ముద్దయిలు అన్నారు.ఈ ముగ్గురు ముద్దయిలను ఆలమూరు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచగా ఈనెల 12 వరుకు రిమాండ్ విధించినారు.ఈకేసులో చాకచక్యంగా వ్యవరించి కేసును చెందించిన రామచంద్రపురం డిఎస్ పిఓ రామకృష్ణ, మండపేట టౌన్ ఎస్ఐ హరికోటి శాస్త్రి, సతీష్, రమేష్ లను అంబేద్కర్ కొనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ అభినదించడం జరిగింది.

# పోలింగ్ బూత్‌ల వద్ద మంచినీరు ఏర్పాటు

## రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఆదేశం



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ఎన్నికలకు ముందురోజు, అదే రోజు ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద పూర్తిస్థాయిలో మంచినీటి సదుపాయం కల్పించాలని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై శనివారం సాయంత్రం ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ అధికారులతో సమీక్షించారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని 233 పోలింగ్ స్టేషన్ల వద్ద విధి నిర్వహణలో ఉండే ఎన్నికల సిబ్బందితోపాటు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు కూడా నీరు సమృద్ధిగా అందించాలన్నారు.

ఆ మేరకు ఆయా పోలింగ్‌స్టేషన్ల పరిధిలో అందుబాటులో ఉన్న ఆర్వో ప్లాంట్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. గుర్తించిన వాటర్ ప్లాంట్‌ల ద్వారా సమీపంలోని పోలింగ్‌స్టేషన్లకు అవసరమైన మేరకు నీరందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్‌ఈ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్‌ఈ పి.వెంకటరావు, ఈఈ మాధవి, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, డిఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# వన్నె చింతలపూడి లో ఘనంగా పైడిమల్లమ్మ తల్లి జాతర



**విశ్వం వాయిస్-అమలాపురం రూరల్**

అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామ దేవత శ్రీ పైడి మల్లమ్మ తల్లి జాతర ఘనంగా భక్తులు నిర్వహించారు.పూర్వ కాలం నుండి నడింపల్లి వారు పుట్టిన వారిగాను,జంపన వారు అత్తవారు గాను వ్యవహరించటం అనాదికాలం నుంచి జరుగుతుంది.ఈ సందర్భంగా గరగా నాట్యాలు, వినోదమైన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సంవత్సరం లో భక్తులు ఏర్పాటు చేసినట్టు వంటి వెండి ఘట్టం మూడు లక్షల రూపాయల అయింది.పుట్టిన వారుగా నడింపల్లి రామరాజు దంపతులు, అత్తఇంటివారుగా జంపన రమేష్ రాజు దంపతులు చే ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కు ప్రసాదం ,చీరలు,గాజులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 07 ఏప్రిల్ 2024




www.viswamvoice.com

## మిసెస్ ఇండియా 2024 టైటిల్ విన్నర్ రత్న మెహరా



**కుటుంబ ప్రోత్సాహంతోనే ఇంతటి అరుదైన గుర్తింపు**

**తన కుటుంబమే నా బలం అందుకే విన్నర్ గా నిలిచా..**

**రాజమండ్రి మహిళగా చాలా ఆనందిస్తున్నా రత్న మెహరా**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** హైదరాబాద్‌కు చెందిన రత్నమెహరా మిసెస్ ఇండియా 2024 టైటిల్ గెలుచుకున్నారు. న్యూఢిల్లీలోని గుర్గావ్‌లో నిర్వహించిన మిసెస్ ఇండియా కాంటెస్ట్‌లో ఈ అరుదైన గౌరవం దక్కింది.ఈనేపథ్యంలో శనివారం ఉదయం స్థానిక హోటల్ లా హాస్పిన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రత్న మెహరాను కెకె యాడ్స్ అధినేత ఆర్కే సాయి పరిచయం చేసారు.ఆమె భర్త బలభద్ర రూపేష్ కుమార్ మరోసారి కిరీటాన్ని ధరింప జేశారు. డా బలభద్ర సురేష్ కుమార్ మాట్లాడుతూ తన మరదలు రత్న మెహరా వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్నప్పటికీ రాజమండ్రి వారి కోడలు కావడంతో తన ఆనందాన్ని ఇక్కడ పంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఆడవాళ్లు అన్ని రంగాల్లో ముఖ్యంగా ఫ్యాషన్ షో వంటి రంగాల్లో కూడా రాణిస్తున్నారని, కొంతమంది మహిళలు పెళ్లయ్యాక తమ అభిలాషను నెరవేర్చుకోవడం సాధ్యం కాకుండా పోతుందని, అయితే రత్న మెహరా అభిలాషను గుర్తించి తన తమ్ముడు రూపేష్ కుమార్ ప్రోత్సాహం అందించాడని డా సురేష్ కుమార్ తెలిపారు. హిమబిందు సురేష్ కుమార్ మాట్లాడుతూ తన సోదరి చేసిన కృషికి ,మరిది అందించిన సహకారం తోడై ఈ విజయం దక్కిందని అన్నారు.రూపేష్ కుమార్ మాట్లాడుతూ రత్న మెహరా తమ ఇంట్లో రాణియేనని, అయితే మిసెస్ ఇండియా విన్నర్ గా నిలవడం వలన రాణులకే రాణి అయిందని వ్యాఖ్యానించారు.

రత్న మెహరా మాట్లాడుతూ తనకు కుటుంబ సహకారం పుష్కలంగా అందిందని, తన కుటుంబమే తన బలం అని, అందుకే విన్నర్ గా నిలిచానని చెప్పారు. దేశం నలుమూలల నుండి మహిళలు పాల్గొన్న ఈ కాంటెస్ట్ లో అనేక ఇంటర్వ్యూలు,ఆడిషన్ల తర్వాత, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 30 మంది నిష్ణాతులైన మహిళలు గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఫైనలిస్టు లంతా టూరిజం రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్, టాలెంట్ రౌండ్, రెట్రో రౌండ్, ఫిట్‌నెస్ రౌండ్, ఫుడ్ కనెక్ట్ రౌండ్, గ్లిట్జ్ అండ్ గ్లామర్ రౌండ్,యాంజిల్స్ రౌండ్, ఫ్యాషన్ రౌండ్, ప్యాషన్ రౌండ్, క్లాసికల్ డ్యాన్స్ రౌండ్, ప్రశ్న వంటి అనేక రౌండ్‌ల పరీక్షలకు లోనయ్యారని వివరించారు. ధైర్యం, దయ, తెలివి, తేజస్సు ప్రదర్శించడం కోసం రౌండ్, ర్యాంప్ వాక్‌లకు సమాధానం ఇవ్వడంతో అన్ని పరీక్షల తర్వాత, గ్రాండ్ ఫినాలేలో విన్నర్ గా నిలిచానని, ఈ కిరీటాన్ని అలంకరించారని రత్న మెహరా తెలిపారు.

గతంలో కొన్ని టెలివిజన్ పోటీలలో కూడా పాల్గొన్నానని, ముఖ్యంగా ఈటీవి నిర్వహించిన "పరిపూర్ణ మహిళ" షోలో విజేతగా నిలిచిన తాను సెప్టెంబర్ 2023లో హైదరాబాద్‌లో జరిగిన మిసెస్ ఇండియా తెలంగాణ, 2023 టైటిల్ కోసం రన్నరప్ గెలుచుకున్నట్లు రత్న మెహరా తెలిపారు. మిసెస్ ఇండియా తెలంగాణ ప్రయాణం అద్భుతమని, మిసెస్ ఇండియా తెలంగాణ పోటీల సందర్భంగా పోచంపల్లి నేత కార్మికులను ప్రోత్సహించ డం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని నమ్మడం వలన మిసెస్ ఇండియా తెలంగాణ 2023 గెలుచుకున్న తర్వాత, ఆమె అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆమె చెప్పారు. బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ కోసం అనేక ర్యాంప్ వాక్‌లు చేసి, బ్రెస్ట్ క్యాన్సర్‌పై పోరాటంలో చేతులు కలిపినట్లు ఆమె చెప్పారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమా లకు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి, ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం ద్వారా అనేక మంది నిరుపేద పిల్లల విద్య కోసం సహాయం కూడా చేసినట్లు ఆమె తెలిపారు. సొసైటీ ఫర్ ఎంపవరింగ్ ఉమెన్ టు అచీవ్ (ఎస్ ఈ డబ్ల్యు ఏ ), మహిళల సాధికారత లక్ష్యంతో సభ్యురాలిగా, విద్య, సంస్థ, తాదాత్మ్యం, మెరుగుదల, సాధికారత, పర్యావరణం, ఇతర కార్యక్రమాల వంటి వివిధ కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నామని వివరించారు.

ఈ పోటీ కోసం నెలల తరబడి కష్టపడ్డానని, ఆరు మాసాలు ఎక్కువగా కృషి చేసినట్లు రత్న మెహరా తెలిపారు.




పోటీ పడుతున్న ప్రతి స్త్రీ తమదైన రీతిలో అద్భుతంగా ఉన్నప్పటికీ, ఆమెలో ఉన్న పట్టుదల, కృషి, నైతికత, నాయకత్వ నైపుణ్యాలు ఆమెను వేరుగా ఉంచుతాయని తెలిపారు.

ఇంతటి గౌరవప్రదమైన గౌరవం లభించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు. తన భర్త మిస్టర్ రూపేష్ కుమార్, మిసెస్ ఇండియా 2024 బెస్ట్ సపోర్టివ్ హజ్బెండ్ అవార్డును గెలుచుకోవడంతో తన ఆనందం రెట్టింపయిందన్నారు. విశేషమైన, అసాధారణమైన మద్దతు తెల్పి, మార్గదర్శకత్వం వహించిన శ్రీమతి మమతా త్రివేది (డైరెక్టర్, మిసెస్ ఇండియా తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్), శ్రీమతి దీపాలి ఫడ్నిస్ (డైరెక్టర్, మిసెస్ ఇండియా)కి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పోటీ సమయంలో తనను ప్రోత్సహించి, ఓటు వేసిన తన స్నేహితులు, బంధువులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కాగా రత్న మెహరా హైదరాబాద్‌లో పుట్టి పెరిగి,సికింద్రాబాద్‌లోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య అభ్యసించి,హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ నుండి పట్టభద్రురాలయ్యారు. కంప్యూటర్ అప్లికేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉంది. తన భర్తతో కలిసి ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించి, సంకల్పంతో పాటు కృషితో, వారు తమ సంస్థను అనేక రెట్లు పెంచారు. వందల మంది యువకులకు ఉపాధి ఇచ్చారు. అభిరుచి, అంకితభావం, కష్టపడి పనిచేయడం, సానుకూల ఆలోచన, నాయకత్వ నైపుణ్యాలు ఆమె బలాలు. ఇద్దరు చిన్నపిల్లల తల్లి కావడంతో వ్యాపారాన్ని, కుటుంబాన్ని రెండు కళ్లలాగా నిర్వహిస్తూ, ఆనందంలో అందం ఉందని ఆమె అన్నారు. ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండాలని, జీవితాన్ని సంపూర్ణంగా జీవించాలని, మగవారి కంటే మహిళలు ఎక్కడా తక్కువ కాదనిబలంగా నమ్ముతానని ఆమె తెలిపారు.మరో జన్మలో కూడా మహిళ గానే పుట్టాలని కోరుకుంటు న్నట్లు కాంటెస్ట్ లో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చానని చెప్పానని రత్న మెహరా పేర్కొంటూ, సహనానికి స్త్రీ మారుపేరన్నారు.ప్రసవం తర్వాత మహిళ ఎంతటి ఆనందం పొందుతుందో ఈ కాంటెస్ట్ లో విన్నర్ గా నిలిచినపుడు అదే భావన కలిగిందని ఆమె వ్యాఖ్యానించారు. మెహర్ బాబా భక్తులం కనుక పేరు చివర మెహరా అని పెట్టుకున్నామని చెప్పారు.

## చంద్రబాబు మాటలన్నీ పచ్చి అబద్ధాలే..

- నమ్మితే నట్టేట ముంచేస్తారు
- 2014 లో ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలి..
- ప్రధాని మోదీని ఉగ్రవాది అన్న చంద్రబాబు ఇప్పుడు పొగడుతున్నారు..
- అందితే జుత్తు..అందకపోతే కాళ్ళు..ఇదే చంద్రబాబు నైజాం
- మీడియా సమావేశంలో రాజమండ్రి ఎంపీ భరత్..




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్** దినపత్రిక: టీడీపీ చంద్రబాబు ఏ ఎండకా గొడుగు పట్టే రకమని, అందితే జుత్తు అందకపోతే కాళ్ళు పట్టుకునే గుణం ఆయనదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. శనివారం సాయంత్రం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన చంద్రబాబు తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిగ్గా పది సంవత్సరాల క్రితం 2014లో ఇదే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఎన్నికల బరిలో నిలబడి విజయం సాధించాయని, ఏపీకి టీడీపీ ప్రభుత్వం ఏమి వరగబెట్టిందో చంద్రబాబు చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని, మహిళలకు రుణమాఫీ చేస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తానని, నిరుద్యోగ భృతి కల్పిస్తానని ఇలా ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఏ ఒక్క హామీ అయినా చంద్రబాబు నెరవేర్చారా అని ప్రశ్నించారు. గత 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏతో విడిపోయి ప్రధాని నరేంద్ర మోదీని నోటికొచ్చినట్టు అనరాని మాటలు, నానా దుర్భాషలాడిన చంద్రబాబు మళ్ళా మోదీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారు, మోదీ -చంద్రబాబుల మధ్య ఏమి అవగాహన కుదిరిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఈ రాష్ట్రానికి ఏమి చేశారో, ఏమి అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఎంపీ భరత్ డిమాండ్ చేశారు. 2014-19లో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయకపోవడం వల్లనే 2019 ఎన్నికలలో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారనే విషయం మర్చిపోకూడదన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. చంద్రబాబుకు నరం లేని నాలుకని, నోటికి ఏదొస్తే అది అనేసి, ఆ తరువాత బుకాయించడం అలవాటే అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల కారణంగానే రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, నీతి అయోగ్ నివేదిక పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది అన్నారు. చంద్రబాబు తను చేసిన పాపాలు, స్కాంల నుండి బయట పడేందుకు, జైలుకు వెళ్ళకుండా ఉండేందుకే బీజేపీతో పొత్తుకు తహతహలాడారనే విషయం అందరికీ తెలుసునన్నారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రేపు జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు ఉచితంగా మూడు సిలెండర్ల హామీతో ముప్పై చెరువుల నీళ్ళు తాగిస్తారన్నారు. చంద్రబాబు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డివి విలువలతో కూడిన రాజకీయాలని, ప్రజలను వంచించడం ఆయనకు చేతకాదన్నారు. మాట మార్చడం, మడమ తిప్పడం జగనన్నకు చేతకాదన్నారు. అందుకే ప్రజలు రేపటి ఎన్నికలలో అఖండ విజయాన్ని అందివ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీ భరత్ జోస్యం చెప్పారు.

### జిల్లావ్యాప్తంగా పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నిక ల అధికారి హిమాన్షు శుక్లా**

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు ,జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పిలు జిల్లా జాయింట్ కలెక్టర్లతో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పై ఓటరు దరఖాస్తుల పరిష్కారం, సీజర్ మేనేజ్మెంట్ వ్యవస్థ , సి విజిల్ , సువిధ యాప్ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు తదితర అంశాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులు రాజకీయా పార్టీల ఇంటింటి ప్రచారం కోసం అనుమతులు తప్పని సరని ముందుగా ఆమేరకు సంబంధిత అధికారుల ద్వారా అనుమతులు పొందాలని




సూచించారు. తదుపరి సంబంధిత ప్రాంతీయ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు . రాష్ట్ర స్థాయి పరిశీలకులు రావడం జరుగుతోందని. ఎన్నికల నిర్వహణలో నియమితులైన అధికార యంత్రాంగం పూర్తి జవాబుదారీతనంతో బాధ్యత యుతంగా వ్యవహరించి శాంతి యుతంగా, స్వేచ్ఛ యుతంగా నిష్పక్ష పాతంగా ఎన్నికలను నిర్వహించడం లో నిబద్ధత కలిగి ఉండాలని స్పష్టం



చేశారు. ఎన్నికల ప్రక్రియ లో ఎటువంటి సందేహా లున్న నివృత్తి చేసుకొని బాధ్యతా యుతంగా మెలుగుతూ పారద ర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఎన్నికలలో ఓటర్లు నిర్భయంగా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సీజర్ మేనేజ్మెంట్ వ్యవస్థ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సువిధ యాప్ ద్వారా రాజకీయ పార్టీలు 48 గంటల ముందుగా అనుమతులు పొందాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతో%శీ%దన్నారు. నిర్ణీత సమయం లోగా మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలన్నారు జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ అడ్మిన్ ఎస్పి ఖాదర్ భాషా రిటర్నింగ్ అధికారులు ఎస్ సుధా సాగర్, జీవివి సత్యానారాయణ, ఏ శ్రీరామచంద్రమూర్తి, జి కేశవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా




**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ..విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్..జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నోడల్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు తొలగింపులకు సంబంధించి ఫారం 6, 7, 8ల పరిష్కారం, సీ విజిల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులు వాటి పరిష్కారంబీ ఎంసీసీ కేసుల రిపోర్టు, ఎన్నికల సీజర్ మ్యానేజ్ మెంట్, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, అంతర జిల్లా, అంతర రాష్ట్ర చెక్క్ పోస్టుల తనిఖీ అంశాలు, జిల్లాలో ఎన్నికల సక్రమ నిర్వహణకు అవసరమైన సన్నద్ధత ఇతర ఎన్నికల అంశాలపై సీఈవో ముఖేష్ కుమార్ మీనా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటన విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నాటికి ఓటరు జాబితాపై నమోదైన అభ్యంతరాల పరిష్కారించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సీ విజిల్ యాప్ నమోదైన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్.. సీఈవోకి వివరించారు. కలెక్టర్ ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులుబీ డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డీపీవో కె.భారతి సౌజన్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి శ్రీనివాస్ డీఎల్డీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### రాజమహేంద్రవరంలో

## ముద్రగడ పర్యటన

**కాపు నాయకుడు అర్లపల్లి బోస్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ముద్రగడ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ప్రముఖ కాపు నాయకుడు ఆర్లపల్లి బోస్ ను ముద్రగడ మర్యాద పూర్వకంగా కలిశారు.ఆర్లపల్లి బోస్ ఆరోగ్య పరిస్థితిని తెలుసు కున్నారు.ముద్రగడ మాట్లాడుతూ ఆర్లపల్లి బోస్ తో మంచి పరిచయాలన్నాయని అలాగే తూర్పుగోదావరి జిల్లాలో మంచి పట్టున్న వ్యక్తిని ముద్రగడ బోస్ సేవలను కొనియాడారు.ముద్రగడను ఆర్లపల్లి బోస్ నివాసం లో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రామినీడి మురళి, జక్కంపూడి గణేష్, చవ్వాకుల సుబ్రమణ్యం, ప్రముఖ కాంట్రాక్టర్ గణేశుల రాంబాబు, గౌతు స్వామి, గణేషుల లచ్చబాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు

**ఎన్నికల ముందు మాత్రమే బాబుకు మేనిఫెస్టో గుర్తొస్తుందా..**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని, అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మండిపడ్డారు. స్థానిక రమణయ్యపేటలోని వైద్య నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ.. 2014లో టీడీపీ, జనసేన, బీజేపీ సుమారు 650 ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఇదే కూటమితో గ్యారంటీలు, వారంటీలంటూ చంద్రబాబు ఇప్పుడు కొత్త హామీలతో ప్రజలను మభ్య పెట్టేందుకు మళ్లీ వస్తున్నాడని ఆరోపించారు. ఎన్నికల ముందు మాత్రమే బాబుకు మేనిఫెస్టో గుర్తొస్తుందాని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చే షూరిటీలు, గిరిటీలు, హామీలు నీటిపై రాతలేనని, వాటిని నమ్మి మోసపోవద్దు అన్నారు. తమది ఉత్తుత్తి హామీలు ఇచ్చే బూటకపు ప్రభుత్వం కాదని, ఓటు కోసం గాలి మాటలు చెప్పే ప్రభుత్వం కాదన్నారు. రాష్ట్రానికి 15 సంవత్సరాల ప్రత్యేక ప్యాకేజీ, రైతు రుణమాఫీ, పొదుపు సంఘాల రుణాలు రద్దు, ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్, ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి, రూ. 10వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, సింగపూర్ ని మించి అభివృద్ధి, ప్రతి నగరంలో హైటెక్ సిటీ అంటూ ఉత్తుత్తి హామీలు ఇచ్చిన చంద్రబాబు వీటిలో ఒకటైన నెరవేర్చలేదని కన్నబాబు తెలిపారు. సీఎం జగన్ రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాలను ఇచ్చారని, గతంలో చంద్రబాబు మూడు సెంట్లు స్థలం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పనులు కొనసాగాలంటే వైఎస్ఆర్సిపిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన జగనన్న రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి హామీని నెరవేర్చారని ఇదే చంద్రబాబుకు జగన్ అన్నకు ఉన్న తేడా అన్నారు. దీనిని గుర్తెరిగి జగనన్నను నిండు మనసుతో ఆదరించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలుసుకున్న చంద్రబాబు




అయోమయానికి గురవుతున్నారంటూ ఎమ్మెల్యే కన్నబాబు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కరప జడ్పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కన్నబాబును గెలిపించాలి

- భర్త గెలుపు కోసం భార్య ప్రచారం



**కాకినాడ రూరల్ విశ్వంవాయిస్ న్యూస్:** సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి చూసి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కన్నబాబును గెలిపించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు భార్య కురసాల శ్రీవిద్య అన్నారు. కాకినాడ రూరల్ పరిధిలోని కాకినాడ అర్బన్ పరిధిలోని 49వ డివిజన్ లో శనివారం ఆ డివిజన్ సచివాలయం ఇంచార్జ్ వైసీపీ లీడర్ రమణాతి మురళి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెను గజమాలతో రమణాతి మురళి, ఉభయగోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. డివిజన్ లోని గడపగడపకు వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి తన భర్త కన్నబాబును మళ్ళీ ఆశీర్వదించండని ఓట్లు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా శ్రీవిద్య మట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే కన్నబాబు అభివృద్ధి చేసి చూపించారని పేర్కొన్నారు. కన్నబాబును మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో 47వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజారపు వెంకటలక్ష్మి కృష్ణ, 49వ డివిజన్ ఇంచార్జ్ కడియాల చిన్న, 50వ డివిజన్ ఇంచార్జ్ ఐ శీను, కందాల దుర్గ, వెండి రమణ, మహిళా నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీ లోకి బాబురావు



**విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గం కోనసీమ జిల్లాలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు పర్యటనలో భాగంగా ద్రాక్షరామలో బహిరంగ సభ అనంతరం రామచంద్రపురంలో స్థానిక వి ఎస్ ఎమ్ కాలేజీలో ఉండటం జరిగింది. అనంతరం తరువాత రోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులుతో రామచంద్రపురంలో సందడి నెలకొంది,చంద్రబాబు తో జిల్లాలో నాయకులు కలిసిన అనంతరం స్థానిక రామచంద్రపురం నియోజకవర్గం పట్టణ కాపు సంఘం ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు నారా చంద్రబాబు సమక్షంలో టీడీపీ లోకి జాయిన్ అయ్యారు.బాబురావు కు చంద్రబాబు పార్టీ కండువ వేసి ఆహ్వానిసస్తూ అభినందనలు తెలియజేసారు.

ఈసందర్భంగా బాబురావు మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ వున్న నాయకుడని, పార్టీ విధి విధానాలు నచ్చి టీడీపీలో చేరటం జరిగిందని బాబురావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభిహృద్ధి చెందాలంటే మళ్ళీ బాబు రావాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కాపులకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు.ఈ నేపథ్యంలోనే టీడీపీ లోకి చేరడం జరిగిందన్నారు.ఒక అవకాశం అంటూ జగన్ అడగటం వలెనే వైసీపీ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రజలలో మార్పు మొదలైందన్నారు.ఇప్పుడు జగబోయే ఎన్నికలులో కూటమి అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు.ఇది ఇలా ఉండగా రామచంద్రపురం అసంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మరియు పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ ని గెలిపించే విధంగా పనిచేస్తాం అన్నారు.

# ఆర్థికంగా నష్టం చేసిన తమ్మునిపై చర్యలు తీసుకోవాలి

తమ్మునిపై పోలీసులకు అన్న ఫిర్యాదు



**కరప, విశ్వంవాయిస్ న్యూస్ :** తనకు ఆర్థికంగా నష్టం కలిగించిన తమ్మునిపై తగు చర్యలు తీసుకోవాలని కరప పోలీసులను అన్న దోనం అప్పారావు శనివారం మండల కేంద్రం కరప పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కొంగోడు గ్రామానికి చెందిన దోనం అప్పారావు చెరువులో చేపలు, రొయ్యలు పెంచుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అప్పారావు సాగు చేసుకుంటున్న చెరువు నుండి కాలువలోకి తూము ఏర్పాటు చేసి రొయ్యలు, చేపలు బయటకు పోయేలా చేశారని పేర్కొన్నారు. కనుక ఆర్థికంగా నష్టం కలిగించిన తమ్మునిపై చర్యలు తీసుకోవాలని అప్పారావు కరప పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. తమ్మునిపై చర్యలు తీసుకోకపోవడంతో అప్పారావు కుటుంబ సభ్యులు శనివారం కరప పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

# ఏపీకి కేంద్రం తీరని అన్యాయమే చేసింది..

- కేంద్రమేమీ ఆకాశం నుండి ఊడి పడలేదు..
- రాష్ట్రం కట్టిన డబ్బులే కదా కేంద్రం ఇచ్చేది..
- రాజమండ్రి తిరిగి పురంధేశ్వరి మాట్లాడితే బాగుంటుంది
- అసలు ఆమెకు రాజమండ్రి సరిహద్దులు తెలుసా?!
- మీడియా సమావేశంలో రాజమండ్రి ఎంపీ భరత్..



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమండ్రి నగరంలో అభివృద్ధిని గూర్చి మాట్లాడేటప్పుడు ఎవరో చెబితే కాదు..ఆమె స్వయంగా చూసిన తరువాత మాట్లాడితే బాగుంటుందని ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరిని ఉద్దేశించి రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. శనివారం సాయంత్రం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి చేసిన వ్యాఖ్యలను పాత్రికేయులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఒకవైపు రాజమండ్రిలో అభివృద్ధి జరగలేదని, మరోవైపు కేంద్రం నిధులతోనే ఇక్కడ అభివృద్ధి జరిగిందని ఆమె అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఫస్ట్ అభివృద్ధి జరిగిందా, లేదా అనేది పురంధేశ్వరి స్పష్టంగా చెప్పాలన్నారు. ఇక కేంద్రం అనేది పై నుంచేమీ ఊడిపడలేదని, అన్ని రాష్ట్రాలూ ఇచ్చిన నిధులతోనే కేంద్రం మళ్ళా రాష్ట్రాలకు ఇస్తుందన్నారు. అంతే కానీ కేంద్రం తన సొంత ఖజానా నుంచి ఏమీ ఇవ్వడం లేదన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయంలో, రాష్ట్ర విభజన హామీలు అమలు విషయంలో తీరని అన్యాయం చేసిందని ఎంపీ భరత్ ధ్వజమెత్తారు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపీకి ఇచ్చిన నిధులు, తదితర పథకాలూ తక్కువేనన్నారు. రాజమండ్రి అభివృద్ధి కోసం ఎంపీగా కేంద్రంతో దెబ్బలాడి నిధులు తీసుకొచ్చానన్నారు. గత ఎంపీ మురళీమోహన్ హయాంలో ఎందుకు అభివృద్ధి పనులు చేయలేదో చెప్పాలన్నారు. అప్పుడు టీడీపీ ఎన్డీఏతో అంటకాగే ఉంది కదా..ఎందుకు మోరంపూడి ప్లే ఓవర్ బ్రిడ్జి, విమానాశ్రయం అభివృద్ధికి, రైల్వేస్టేషన్ అభివృద్ధికి, జాతీయ రహదారుల అభివృద్ధికి నిధులు తేలేకపోయారని ప్రశ్నించారు. కేంద్రంతో ఫైట్ చేసి సాధించిన తరువాత పారాచూట్ నుంచి దిగి ఈ అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనే అంటే సరిపోదన్నారు. గతంలో టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు, మేయర్లు రాజమండ్రి నగరానికి చేసిన అభివృద్ధి చెప్పగలరా అని ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న నాయకులను కాదని ఎవరెవర్నో ఇక్కడికి వలస పక్షులు మాదిరిగా పంపిస్తే, తమ రాజకీయ లబ్ధి కోసం అవగాహన లేకుండా ఇలానే మాట్లాడతారని ఎంపీ భరత్ ధ్వజమెత్తారు.

# తాళ్ళపాలెం ప్రధాన రోడ్డును పునర్నిర్మించండి ...!

ఇండ్ల నిర్మాణ పధకాలను ఇప్పించండి - సీలింగ్ భూముల్ని తిరిగి మాకిచ్చేయండి

ఇందులో 10 ఎకరాల భూమిని అమ్మేసారు - వరుపులకు తాళ్ళపాలెం వాసుల వినతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

మా గ్రామానికి నూకాలమ్మ గుడి కూడలి నుంచి గ్రామ ప్రధాన రహదారిని పునర్నిర్మించండని వరుపుల సుబ్బారావును తాళ్ళపాలెం గ్రామస్తులు మూకుమ్మడిగా కోరారు. సుమారు 25 ఏళ్ళుగా రహదారి బాగులేక రాకపోకల్లో రాత్రీ, పగలూ పిల్లలు, పెద్దలు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు. ఇప్పటి వరకూ ఏ నాయకుడూ పట్టించుకోలేదని, ఓట్లు వేయించుకున్నాక ముఖం చాటేస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని మండపం, కొంతంగి పంచాయతీల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు గడప గడపకు మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుతో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుతగా శంఖవరం మండలం మండపం పంచాయతీ శివారు తాళ్ళపాలెం గ్రామాన్ని మధ్యాహ్నం 11 గంటలకు వరుపుల ప్రచార బృందం సందర్శించింది. గ్రామస్తులు మంగళ హారతులతో వరుపులకు ఘనస్వాగతం పలికారు. స్థానిక రామాలయ శ్రీ సీతారాములను వరుపుల, శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు దర్శించుకుని, టెంకాయలను కొట్టారు. ఆలయ ప్రాంగణంలో స్త్రీ, పురుషులు గ్రామ సమస్యలను ఏకరువు పెట్టారు. శంఖవరంలోని కుసుమంచి కుటుంబీకులకు తాళ్ళపాలెంలో ఉన్న సుమారు 30 ఎకరాల భూములను జగనన్న ఇండ్ల కాలనీకి అన్నవరం లబ్దిదారులకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని, తీరా ఆ భూమిని లబ్దిదారులకు పంచలేదని, ఇప్పటికే అందులో 10 ఎకరాల భూమిని అనధికారికంగా అమ్మేసారని తెలుపారు. ఆ భూమిని సుమారు 30 ఏళ్ల క్రితమే తాళ్ళపాలెం గ్రామస్తుల్లో కొందరం ఆక్రమించుకుని సాగుచేసుకుని జీవనాధారం సాగిస్తున్నారు. అయితే ఆ భూమిని ప్రభుత్వం కొనుగోలు సందర్భంగా మిమ్మల్ని ఖాళీ చేయించారని, ఎలాగూ అనధికారికంగా అమ్మేస్తున్నారు గనుక దానిని తిరిగి మా ఆక్రమణదార్లకే తాత్కాలికంగా అప్పగించాలని, ప్రభుత్వానికి అవసరమైనప్పుడు తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని కోరారు. అలాగే చాలా మందిమి సరియైన ఇళ్ళు నిర్మించు కోలేకపోయామని, పెద్ద గాలి వీస్తే ఇంటి పైకప్పులు ఎగిరిపోతున్నాయనీ, మాకు గృహనిర్మాణ పథకాలను మంజూరు చేయించాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన వరుపుల మన ప్రభుత్వం వచ్చాక మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. మేమంతా మీ గ్రామానికి వచ్చాం... అలాగే లింగంపర్తిలోని మా ఇంటికి మధ్యాహ్నం సమయంలో ఓ సారి మీరంతా కలసి భోజనానికి రండి. అప్పుడు మీరు మాకు, మేం మీకు, మీ సమస్యలు నాకూ బాగా గుర్తుంటాయని వరుపుల ఆప్యాయంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామం అంతా కలియదిరిగి ప్రచారాన్ని పూర్తి చేసారు. అనంతరం ఇదే మండపం పంచాయతీ పరిధిలోని కొండగౌరంపేటకు చేరుకుని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. సుమారు 400 ఇళ్ళు 250 ఓట్లున్న ఈ గ్రామంలో రోగ గ్రస్తుడై మంచం పట్టిన వృద్ధుడు అప్పారావు గుడిసెలోకెళ్ళి పరామర్శించారు. అలాగే వివాహ వేడుకకు సన్నద్ధం అవుతున్న ఇరటా అప్పారావు ఇంట కాబోయే నవ వధువును వరుపుల ఆశీర్వదించారు. అమ్మా అరిసెలు మాడిపోతాయి... తిరగేయండమ్మా అంటూ వంటల అమ్మలక్కలతో వరుపుల చమత్కరించారు. మధ్యాహ్నం 1 గంట సమయానికల్లా మండుటెండలోనే గ్రామాన్ని అంతటినీ చుట్టిముట్టి తన ఎన్నికల ప్రచారాన్ని వరుపుల పూర్తి చేసారు. మరో పక్క మండలాధీశుడు పర్వత రాజబాబు కుమారుడు, యువ నాయకుడు పర్వత వివేక్ మాత్రం జన సమూహాలను విడివిడిగా కలసి మన పార్టీ, ప్రత్యర్థి పార్టీ బలా బలాలు ఏమిటని ఆరా తీసి ఓటర్ల నాడి తెలుసుకునే ప్రయత్నం చేసారు. ప్రత్యర్థి కన్నా తమకు లభించే ఓట్ల ఆధిక్యతపై అంచనాలు తెలుసు కున్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఇదే శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకూ వరుపుల తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మునుపు రెండు దఫాలు ఇక్కడ ప్రచారం చేయగా మిగిలిన ఇంటింటికీ తిరిగి నేడు ప్రచారాన్ని పూర్తి చేసారు. తాళ్ళపాలెం, కొండ గౌరంపేట, కొంతంగి ఈ మూడు గ్రామాల్లోనూ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వరుపుల వివరించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ ఆధిక్యంతో విజయాన్ని చేకూర్చాలని ప్రజలను వరుపుల సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమాల్లో మండపం సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం, వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు, కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి, ఆయన కుమారుడు, యువ నాయకుడు దూడల శివకుమార్ యాదవ్, అన్నవరం ఎంపీటీసీ సభ్యుడు దడాల సత్యనారాయణ (సతీష్), మండపం యువ నాయకులు పోలం వెంకటరత్నం, ముఖే వీరబాబు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

# చంద్రబాబు కూటమికి ఓటు వేస్తే సంక్షోభమే

- కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** చంద్రబాబు కూటమికి ఓటు వేస్తే సంక్షోభానికి చోటు ఇచ్చినట్లేనని, బాబు ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులూ కరువు కాటకాలతో ప్రజలు అల్లాడిపోయారని కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం మండలంలోని సర్పవరం గ్రామంలో సాయంత్రం పూల మార్కెట్ వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రచార వాహనంపై గ్రామంలోని ఎస్సీపేట, బీసీపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి చేయని వారు, పేదల సంక్షేమాన్ని విస్మరించిన వారు, అణగారిన వర్గాలను అణగదొక్కిన వారంతా కూటమిగా బలహీన వర్గాలకు అన్యాయం చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న పాలనలో పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకూడదని వృద్ధులపై కూడా చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం చూస్తే అధికారం కోసం ఏ వర్గాన్నీ వదలరని సుస్పష్టం అవుతుందన్నారు. దేశ చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ ఫలాలను ఎలాంటి అవినీతి, లంచాలకు ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేసిన ఘనత సీఎం జగనన్నదేనని స్పష్టం చేశారు. పేదల తలరాతలలన మార్చిన ఏకైక సీఎం జగనన్న అని, మరింత మెరుగుపడాలంటే మళ్లీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పొరబాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే జగనన్న అందించిన పథకాలను రద్దుచేసి పేదల రక్తాన్ని పీల్చి పెత్తందార్లకు పెద్దపీట వేస్తాడని విమర్శించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం లో పెద్దఎత్తున అభివృద్ధి చేశామని, పేదల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. పథకాలు కొనసాగేందుకు వైఎస్సార్ సీపీకి విజయాన్ని అందించాలని, ఎంపీగా చలమలశెట్టి సునీల్ ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు పుల్లా చందు, కోటేశ్వరరావు, సర్పంచ్ శీరం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, ఎంపీటీసీలు రాజేష్, గుత్తుల సత్తిబాబు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ఇంటర్మీడియట్ ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డివిఈఓ నూకరాజు గారికి వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ బృందం. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకి ఇప్పటికే పబ్లిక్ పరీక్షలు పూర్తయిన విషయం అందరికీ తెలిసిందే, కానీ కాకినాడ జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యాలు వేసవి సెలవులు ఇవ్వకుండా విద్యార్థులు మానసికంగా వేధించడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థులని మీరు క్లాస్ కు రాకపోతే ఫెయిల్ అయిపోతారని భయపెట్టి మానసికంగా వేధిస్తున్నారని కావున ఇంటర్మీడియట్ కాలెండర్ ప్రకారం మే 31వ తేదీ వరకు ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలకు సెలవులు ప్రకటించడం జరిగింది. కావున తక్షణమే ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు ప్రకటించాలని, సెలవులు ప్రకటించనీ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నటువంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోపాల్,ఆదర్శ కార్తీక్ ,రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# విలువ లేని చోట ఉండలేక రాజీనామా చేసిన పెరుమాళ్ళు,

వైసీపీకి మాజీ ఎంపీటీసీ రాజీనామా



**కొత్తపేట ఏప్రియల్ 6.విశ్వం వాయిస్ న్యూస్** .కొత్తపేట మండలం పలివెల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కడలి పెరుమాళ్లు వైసీపీకి రాజీనామా చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా వైసీపీలో ఆయన ఉన్నారు. అయితే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదని ఏ కార్యక్రమానికి అయినా తనను ఆహ్వానించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన గ్రామంలో 5 మట్టి రోడ్లు ఉన్నాయని వాటిలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని వాపోయారు. అలాగే శానిటేషన్, డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించలేదన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తమ గ్రామంలోకి వచ్చినప్పుడల్లా రోడ్లు వేస్తాను అని చెప్పేవారని తెలిపారు. ఐదు సంవత్సరాలు గడిచిపోయిన తమ గ్రామంలో ఒక రోడ్డు కూడా వేయలేదన్నారు.ఇటు అభివృద్ధి చేయకపోవడం అటు పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో విలువ లేని చోట ఉండలేక రాజీనామా చేస్తున్నట్లు పెరుమాళ్ళు ప్రకటించారు.

# బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం యన్‌డిఎ కూటమి కేంద్రంలో ను రాష్ట్రంలోను 2024లో మళ్ళీ అధికారం లోకి రావడం ఖాయం



**కొత్తపేట ఏప్రియల్ 6. విశ్వం వాయిస్ న్యూస్.** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బీజేపీ మండల ఉపాధ్యక్షుడు అంబర్కన సుధాకర్ నివాసం లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని ముందుగా బీజేపీ జెండాను ఎగుర వేశారు అనంతరం సత్యానందం మాట్లాడుతూ దేశ నిర్మాణం కోసం ఎందరో మహానుభావుల నిస్వార్థ త్యాగం, ఆత్మబలిదానాలతో దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతాపార్టీ అని సత్యానందం అన్నారు.

మోడీ ప్రధానమంత్రి అయిన తరువాత దేశం అభివృద్ధి పథంలో నడవటమే కాకా ప్రపంచంలో లోనే శక్తి వంతమైన నాయకుడిగా పెరు పొందాడు అని మోడీ నేతృత్వంలో యన్ డి ఎ కూటమి కేంద్రంలో ను రాష్ట్రంలో ను 2024 లో మళ్ళీ అధికారం లోకి రావడం ఖాయం అని సత్యానందం అన్నారు.

అదే విధంగా పార్టీ తీసుకున్న నిర్ణయం లో భాగంగా కొత్తపేట నియోజకవర్గ యన్ డి ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు,అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ విజయానికి ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయాలి అని సత్యానందం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం,బీజేపీ కార్యకర్తలు, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



**రామచంద్రాపురం:** పట్టణం స్థానిక ఎల్ఐసి బ్యాంకు ఎదురుగా ఉన్న చర్చి యందు మన బాధ్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంజీవిని వాలంటర్ బ్లేడ్ సెంటర్ రాజమండ్రి వారిచే రక్తదాన శిబిరాన్ని మన బాధ్యత అధ్యక్షులు గారా రాజ్కుమార్ బత్తుల ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ సందర్భంగా సుమారుగా 50 మంది యువత రక్తదాన చేశారు. వీరికి మన బాధ్యత ఫౌండేషన్ వారిచే సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మన బాధ్యత ఫౌండేషన్ ద్వారా గత 12 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ శిబిరం వల్ల అనేక గర్భిణీ స్త్రీలకు ప్రమాదాలకు గురైన వారికి రక్తం అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఎందరో ప్రాణాలు కాపాడం అన్నారు . మన ముఖ్యంగా యువతలో చైతన్య వచ్చి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రమాద బాధితులు ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ కిరణ్ కుమార్ శ్రీనివాసరావు ప్రకాష్ మేఘన అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తధాన శిభిరం



**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రాపురం**

మన బాధ్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రామచంద్రాపురం సెంటినరీ చర్చిలో సంఘ కాపరియైన రాజ్ కుమార్,అధ్యక్షులు మోజెస్ విక్సన్,కార్యదర్శి జుత్తుక అనిల్ కుమార్,కోశాధికారి వి.శామ్యూల్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈరక్తదాన శిబిరంలో పలువురు రక్తదాతలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసారు. ఈసందర్భంగా మన బాధ్యత ఫౌండేషన్ సభ్యుడు బత్తుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రక్తం అవసరం అయిన వాళ్ళకి సకాలంలో రక్తం అందించాలనే ఆలోచనతో మరియు ప్రజల్లో రక్తదానం పట్ల చైతన్యాన్ని కలిగించే ప్రయత్నంలో భాగంగా ప్రతీ నెలా బ్లడ్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, రక్తదానం పట్ల అపోహ వీడి అందరూ ముందుకు వచ్చి రక్త దానం చేస్తే రక్త కొరత తగ్గుతుంది అని తెలియజేసారు. ఈసందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో మన బాధ్యత ఫౌండేషన్ అధ్యక్షుడు గారా అజయ్ కుమార్,సభ్యులు పొలినాటి కిరణ్ బాబు, శ్రీనివాస్,మోకా సురేంద్ర, రాజ్ కుమార్, అనిల్ కుమార్, ఆకాష్,సుదర్శన్,రాజేంద్ర,శివ, సంజీవని బ్లడ్ బ్యాంక్ మేనేజర్,ప్రకాష్,రాజ్ కుమార్,మేఘన,భాను, అఖిల్,మహేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మతపెద్దలును కలసిన కాంగ్రెస్ ఎం ఎల్ ఎ అభ్యర్ధి వెంకట శ్రీనివాస్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఇనుగంటి వారి పేటలో మసీదు నందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేయుచున్న ముండ్రు వెంకట శ్రీనివాస్( పెదబాబు) మత పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను నన్ను ఆశీర్వదించమనికోరారు. ఈ సందర్భంగా మసీదు పెద్ద కరిష్మా మాట్లాడుతూ తమ కమిటీ తరఫునుండి సంపూర్ణ మద్దతిస్తామని సెక్యులర్ పార్టీ ఐన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని ఆయన తెలిపారు. రాజానగరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న పెదబాబుని గెలిపిస్తామని ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అపోలో హాస్పిటల్ బ్రాంచ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమండ్రి స్థానిక ప్రకాశం నగర్ ఆనంద్ స్వీట్స్ ప్రక్కన డాక్టర్ ఇ కృష్ణమూర్తి హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ క్లినిక్ నందు అపోలో హాస్పిటల్(కాకినాడ) వారి కిడ్నీ ట్రాన్సప్లాంట్ క్లినిక్ బ్రాంచ్ ను శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ జీవీ రావు (జనరల్, లాప్రోస్కోప్, ట్రాన్సప్లంట్ సర్జన్ ),డాక్టర్ సీహెచ్ అనిల్ కుమార్ (నెఫ్రాలోజిస్ట్) ,డాక్టర్ కరుణాకర్ రెడ్డి(యూరాల జిస్ట్ ), డాక్టర్ శ్రీ కృష్ణ పాతూరి(ఆర్థోపెడిక్ ),డాక్టర్ నికిత పాతూరి(జనరల్ మెడిసిన్ ),పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, హాస్పిటల్ యూనిట్ మార్కటింగ్ హెడ్ అంజిబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవీ రావు మాట్లాడుతూ రాజమండ్రి లో ప్రతీ నెల మొదటి,మూడవ ,నాల్గోవ శనివారాలలో ఉదయం 10గంటల నుండి 11గంటల వరకూ వైద్య సేవలందిస్తామని తెలిపారు.

# కళాజాతర బుర్రకత ద్వారా వ్యాధులపై అవగాహన

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరంనియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కిమ్మలగడ్డ, రాజవొమ్మంగి గ్రామం లో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి వారి సూచనలు ప్రకారం ఏడిఎం అండ్ హెచ్ ఓ ఏ ఎం ఓ, సలహా మేరకు డాక్టర్ సుష్మ డాక్టర్ నాగార్జున పర్యవేక్షణ లో ది :6.04.2024

అనగా శనివారం కళాజాతర బుర్రకత ద్వారా డెంగీ, మలేరియా, ఫైలేరియా, చీకున్ గున్య, సీక్కెల్ సెల్ వ్యాధులపై బుర్ర కథ రూపంలో అవగాహనా కల్పించుట, దోమ తెరల వినియోగం, దోమల మందు పిచికారీ గురించి తెలియజేయుట జరిగింది.వేసవికాలంలో ఎండా తీవ్రత గురించి తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి తెలియజేయుట జరిగింది. ఇందులో పాల్గొన్న సిబ్బంది. డాక్టర్ సుష్మ , డాక్టర్ నాగార్జున ఎస్ యు ఓ చిడిపల్లి ప్రసాద్, . హెచ్ వి రామబ్బాయి, హెచ్ వి లక్ష్మమ్మ, ఏ ఎన్ ఎం సత్యవతి, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నానీబాబు, లక్ష్మయ్య పాల్గొనుట జరిగింది.

ఏడిఎంహెచ్వో ఆఫీస్ నుండి వచ్చిన హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ మాతృ శిశు మరణాలు గురించి, సీక్కెల్ సెల్ అనేమియా వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త లు, కిషోర బాల బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వివిధ అంశాలపై పీహెచ్ సిబ్బందికి మీటింగ్ పెట్టి అవగాహన కల్పించుట జరిగింది.





# గంటి గ్రామ రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తాం

## సత్యానందరావు, హరీష్

**కొత్తపేట ఏప్రియల్ 6. విశ్వం వాయిస్ న్యూస్.**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే గంటి గ్రామ రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తామని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మధూర్ అన్నారు.కొత్తపేట మండలం గంటి గ్రామంలోని పల్లిపాలెంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సత్యానందరావు,హరీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ అయిదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు.గంటి పల్లిపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.హరీష్ మాట్లాడుతూ నేషనల్ హైవేకు సమీపంలో ఉన్న గంటి గ్రామాన్ని హైవేకు చేరుకునేలా ఏటిగట్టును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో కావాల్సిన అభివృద్ధికి తనవంతు కృషి



చేస్తానని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ కంఠంశెట్టి శ్రీనివాసరావు, చీకరమిల్లి లవరాజు తదితరులు పాల్గొన్నారు

# వీటిని తింటే సంతోషం మీ సొంతం

**విశ్వం వాయిస్ న్యూస్ :** నేటి కాలంలో ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులే కాదు.. మిగతా ఇతర రంగాల్లో పనిచేసే ఉద్యోగులు కూడా విపరీతమైన పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. పని ఒత్తిడి వల్ల సరైన సమయానికి కూడా తినలేకపోవడం వల్ల వారికి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. మరి ఒత్తిడికి చెక్ పెట్టాలంటే ఏం చేయాలి? రోజూ వ్యాయామాలు చేసినా ఒత్తిడి తగ్గకపోతే.. మీ ఆహారంలో వీటిని భాగం చేసుకుంటే సంతోషం మీ సొంతం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకుందామా..!

సాల్మన్ ఫిష్ : సాల్మన్, ట్యూనా వంటి ఫిష్‌లలో ఒమేగా %--% 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, సంతోషాన్ని పెంచుతాయి.

బచ్చలికూర : బచ్చలికూరలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. ఉల్లాసంగా ఉంచడంలో సహాయపడుతుంది.

పెరుగు : పులియబెట్టిన ఆహారాలు తినడంతో ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇడ్లీ, దోస, పెరుగు తినడంతో ఒత్తిడి తగ్గుతుంది. ఆనందం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.


ద్రాక్ష : నీటిశాతం ఎక్కువగా ఉండే ద్రాక్ష పండ్లు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా



ఉంటారు.

అవకాడో : అవకాడోలో విటమిన్ బి6, ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయి.

# వేసవి తాపాన్ని తగ్గించే చియా సీడ్స్



**విశ్వం వాయిస్ న్యూస్ :** నలుపు, తెలుపు రంగుల్లో మార్కెట్లో లభించే చియా సీడ్స్ వల్ల అధిక బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. అధిక బరువుతో బాధపడేవారు చియా సీడ్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటే బరువు తగ్గుతారని పలు పరిశోధనలు వెల్లడించాయి.

చియా సీడ్స్‌ని నేరుగా తీసుకోకూడదు. వాటిని నీటిలో నానబెట్టాలి. అలా నానబెట్టిన వాటిని పెరుగులోనూ, సలాడ్స్‌లోనూ వేసుకుని తీసుకోవచ్చు.

నానబెట్టిన వాటిని ఒక గ్లాసు నీటిలో వేసుకుని అందులో కొద్దిగా నిమ్మరసం, ఉప్పు లేదా పంచదార, గ్యాస్ వాటర్‌ని పోసుకుని తీసుకోవచ్చు.

చియా సీడ్స్ వల్ల బరువు మాత్రమే కాదు. వేసవి తాపం నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.

చియా సీడ్స్‌లో ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల ఇవి జీర్ణక్రియకు ఎంతో దోహదపడతాయి. మీ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి.

# వేసవిలో పచ్చి మామిడి తింటే.. ఆరోగ్య ప్రయోజనాలెన్నో!

వేసవిలో పచ్చి మామిడి విరివిగా దొరుకుతుంది. వీటితో సంవత్సరానికి సరిపడా ఆవకాయని పెట్టుకోవచ్చు. లేదా జ్యూస్‌ల్లో ఉపయోగించడమో, ఇతర స్పెషల్ డిషెస్ తయారుచేయడమో చేస్తుంటారు. అలాగే పచ్చిమామిడి ముక్కలపై ఉప్పు, కారం చల్లుకుని యమ్మీగానూ తింటారు. ప్రత్యేకించి వేసవిలో లభించే ఈ పచ్చి మామిడిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ మామిడి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందామా..!

పచ్చి మామిడిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోఫిలియా, రక్తహీనత వంటి ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా వ్యవహరిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

రక్తం గడ్డ కట్టడాన్ని నిరోధిస్తుంది.

పచ్చి మామిడిలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడేలా సహాయపడుతుంది.

వేసవిలో పచ్చి మామిడిని తినడం వల్ల డీహైడ్రేషన్‌కు గురికాకుడా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు.

పచ్చిమామిడి అజీర్తి సమస్యల్ని తగ్గిస్తుంది.

పచ్చిమామిడిలో విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయి.



## పిఠాపురంలో పవన్ కు మద్దతుగా రవణం స్వామినయుడు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ఉప్పాడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జాతీయ చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు అమలాపురం మెగా ఫ్యామిలీ ప్రతినిధులు యేడిద శ్రీను, వర్రే శేషు, జిల్లా చిరంజీవి యువత కార్యవర్గ సభ్యులు తదితరులు

## వైఎస్సార్ సీపీలో శెట్టిబత్తుల రాజబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

వైఎస్సార్ సీపీ నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా సీఎం జగన్ సమక్షంలో అమలాపురం నియోజకవర్గనికి చెందిన జనసేన నాయకులు భారీ సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు జిల్లా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీఎం జగన్ భోజన విరామ సమయంలో జనసేన నేతలను సీఎం జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో జనసేన అమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనుబాబు, ఎస్సీ డివిజన్ రాష్ట్ర నాయకుడు ఎం.శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సిహెచ్. వెంకటేశ్వరరావు, జనసేన వీరమహిళా నాయకురాలు చెట్టి సుభాషిణి, జనసేన అమలాపురం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కె. చినబాబు, జనసేన పార్టీలోని వివిధ విభాగాలకు చెందిన ఇతర నాయకులు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు లాంఛనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పింఛన్ దారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ద్వారా అన్ని సచివాలయాలలో పింఛన్లు నూరు శాతం పంపిణీ చేయాలని , పింఛన్ దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు.మండలం వారీగా ఇప్పటికే 9581 మొత్తం పింఛన్లు కు గాను 9383 వరకు పంపిణీ చేసి 98 శాతం సాధించిన సచివాలయం సిబ్బంది ను అభినందించారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరా లో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల కోడ్ అమలు పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం తూర్పు లంక సచివాలయం సందర్శించి పింఛన్ల పంపిణీ వివరాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం హుండీ లెక్కింపు

**కొత్తపేట ఆత్రేయ పురం ఏప్రియల్ 6. విశ్వం వాయిస్ న్యూస**



వాడపల్లి ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు.24,90,540/ – అన్నప్రసాద విరాళం ఆదాయం రు.3,19,272/–ఇన్ సేవలు వల్ల ఆదాయం రు.8,250/–లడ్డూ విక్రయిం రు.5,32,545/– విరాళములు ద్వారా ఆదాయం రు.2,783/–ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.1,67,200/– వెరసి రు.35,20,590/– లు ఆదాయం వచ్చినది అని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తెలియజేశారు.



# వేసవిలో విపరీతమైన వేడి కారణంగా ఆస్తమా సమస్యలు పెరుగుతున్నాయి?

## ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసుకోండి

**విశ్వం వాయిస్ న్యూస్.** శ్వాస కోశ మరియు ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు ప్రతి సీజన్‌లో వివిధ సమస్యలను ఎదుర్కొంటారు. వాతావరణం మారినప్పుడు వివిధ శారీరక సమస్యలు మొదలవుతాయి.

కాబట్టి శీతాకాలం లేదా వేసవి లేదా మరేదైనా సీజన్ అయినా, వారు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆహారం మరియు జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, ఆస్తమా రోగులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ దడ వంటి సమస్యలు ఉన్నాయి. కాబట్టి వేసవి ప్రారంభం నుంచే ఆస్తమా సమస్యను అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాలి.

నిజానికి, శీతాకాలం లేదా హెచ్చుతగ్గుల వాతావరణం ఆస్తమా రోగులకు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే ఉష్ణోగ్రత 41 డిగ్రీలు దాటితే ఆస్తమా రోగి శరీరం కూడా డీహైడ్రేషన్‌కు గురవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది రోగి శరీరంలోని శ్వాసనాళాలను ప్రభావితం చేస్తుంది.

**ఆస్తమాకు కారణాలు**

నిర్జలీకరణానికి గురైన వ్యక్తి యొక్క శ్వాసనాళాల ద్వారా అధిక ఉష్ణోగ్రత వేడి గాలి శ్వాస రూపంలో శరీరంలోకి ప్రవేశించినప్పుడు, నిర్జలీకరణం మరియు వేడి గాలికి ప్రతిస్పందనగా వాయుమార్గాలు ఇరుకైనవి. దీని కారణంగా, రోగి శ్వాసలోపం పెరుగుతుంది మరియు ఆస్తమా దాడిని పొందుతుంది. విపరీతమైన వేడిలో పుప్పొడి, వెక్టర్, ఫంగస్ మరియు డస్ట్ అలర్జీలు పెరుగుతాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు మరియు ఆస్తమా దాడులకు కారణమవుతాయి.

**వేసవిలో ఆస్తమా రోగులు తీసుకోవల్సిన జాగ్రత్తలు**

ఆస్తమా రోగులు విపరీతమైన వేడిలో బయటకు వెళ్లడం మానేయాలి లేదా తగ్గించాలి.

అధిక వేడిలో ఆస్తమా సమస్యలు పెరుగుతాయి. దుమ్ము, ధూళి కూడా ఆస్తమా సమస్యను పెంచుతాయి. అలెర్జీలు మరియు ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. బయటకు వెళ్లాల్సి వస్తే ముక్కు, నోరు కప్పుకోవాలి.

విపరీతమైన వేడిలో వ్యాయామం చేయడం వల్ల ఉబ్బసం ఉన్నవారిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.


తీవ్రమైన వేడిలో, శరీరంలో నీటి కొరత లేకుండా చూసుకోవాలి మరియు పుష్కలంగా నీరు త్రాగాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆస్తమా రోగులు జలుబుకు దూరంగా ఉండాలి.

ఆస్తమా రోగులు వేసవిలో బయటికి వెళ్లేటప్పుడు %చీ%95 మాస్క్‌లను ఉపయోగించాలి. దీంతో వారికి దుమ్ముతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

ఆల్కహాల్ మరియు స్మోకింగ్ అలవాట్లకు దూరంగా ఉండాలి, లేకుంటే ఆస్తమా సమస్య తీవ్రమవుతుంది. ఈ సమయంలో మందులు మరియు ఇన్హేలర్లను సరిగ్గా ఉపయోగించాలి.

ఒత్తిడి ఆస్తమా సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది కాబట్టి అస్సలు ఒత్తిడికి గురికాకండి.

# అద్భుతమైన జ్ఞాపకశక్తి కోసం 4 సింపుల్ టిప్స్..



## ఇలా చేస్తే ఇక మరుపు అనేదే రాదు..

**విశ్వం వాయిస్ న్యూస్.** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి కాస్త తగ్గుతూ వస్తుంది. అయితే కొందరిలో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. కారు కీస్ మర్చిపోవడం, ఏదైనా గదిలోకి వెళ్లి అక్కడికి ఏ పని చేయడానికి వెళ్లామో మర్చిపోవడం జరుగుతుంటుంది.

మొదట్లో ఇవి చిన్న సమస్యలుగా అనిపించినా తర్వాత కాలంలో పెద్ద సమస్యగా మారుతుంటాయి. అందుకే జ్ఞాపకశక్తి తగ్గకుండా జాగ్రత్త పడాల్సిన అవసరముంది. మెదడు శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవం. ఇది ఆలోచనలు, భావాలు, చర్యలన్నింటినీ నియంత్రిస్తుంది. కాబట్టి ఓవరాల్ బ్రెయిన్ హెల్త్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం ముఖ్యం.

ఈ రెండిటినీ కాపాడుకోవాలంటే ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర పదార్థాలు తినడం మానుకోవాలి. ఈ ఆహారాలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతాయి, దీనివల్ల మెదడు పనితీరు దెబ్బతింటుంది. క్రమం తప్పకుండా వ్యాయామం కూడా చేయాలి. వ్యాయామం మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కొత్త మెదడు కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. బ్రెయిన్ హెల్త్‌ను ఇంప్రూవ్ చేసుకోవడానికి పాటించాల్సిన మరికొన్ని టిప్స్ ఇప్పుడు చూద్దాం.

**- మద్యపానంతో చేటు**

అతిగా మద్యపానం చేసే యుక్త వయస్కుల్లో మెదడులోని గ్రే మ్యాటర్ తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. గ్రే మ్యాటర్ జ్ఞాపకశక్తి, ఆలోచన, భావోద్వేగాలకు చాలా ముఖ్యమైంది. ఆల్కహాల్ మెదడును కుదించేస్తుంది. ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం కూడా మెదడులోని గ్రే మ్యాటర్‌ను తగ్గిస్తాయి. అందువల్ల, అధిక మద్యపానం మాని శారీరకంగా చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలి.

**- దీర్ఘకాలిక ఒత్తిడి హానికరం**

ఒత్తిడి మెదడులోని ప్రిఫ్రంటల్ కార్టెక్స్, హిప్పోక్యాంపస్ వంటి ముఖ్యమైన భాగాలను దెబ్బతీస్తుంది. ప్రిఫ్రంటల్ కార్టెక్స్ భాగం నేర్చుకోవడానికి, గుర్తుంచుకోవడానికి, నిర్ణయాలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడి ఈ భాగాన్ని చిన్నదిగా చేస్తుంది. హిప్పోక్యాంపస్ భాగం జ్ఞాపకశక్తికి చాలా ముఖ్యం. ఒత్తిడి ఈ భాగాన్ని నాశనం చేస్తుంది.

**- ఒంటరిగా ఉంటే డేంజర్**

ఒంటరిగా ఉండే యువత, ఇతరులతో కలిసి ఉండే వారితో పోలిస్తే తక్కువ సంతోషంగా ఉండే అవకాశం ఉంది. వీరిలో ఒంటరితనం, విడిపోయిన భావాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి మెదడులోని కొన్ని భాగాల్లో గ్రే మ్యాటర్ పరిమాణాన్ని తగ్గించవచ్చు. %చీ×ఎ% ప్రకారం, రోస్ట్రల్ యాంటీరియర్ సింగ్యులేట్ కార్టెక్స్ (%Rostral anterior cingulate cortex%), రైట్ ప్రిక్యూనియస్ (%right pre-cuneus%) అనే రెండు మెదడు ప్రాంతాలు సంతోషంతో ముడిపడి ఉన్నట్లు కనిపిస్తుంది.

**సోషల్ లైఫ్ ముఖ్యం**

సామాజికంగా చురుకుగా (%వాశీఎఱశ్రీశ్రీ ఎ ఖ్వీఱజవ%) ఉండకపోతే, మెదడు పనితీరు దెబ్బతినవచ్చు. ఎక్కువగా సామాజిక సంబంధాలు లేని వ్యక్తుల్లో మెదడులోని గ్రే మ్యాటర్ తగ్గుతుంది. ఈ పదార్థం సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి అవసరం. అందుకే స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమయం గడపడం చాలా ముఖ్యం.

**- నిద్ర ముఖ్యం**

ప్రతి రాత్రి 7-8 గంటల నిద్ర మెదడు ఆరోగ్యానికి చాలా అవసరం. తక్కువ నిద్ర ఆలోచనా సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చక్కగా నిద్రపోతే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక స్థితి ఇంప్రూవ్ అవుతుంది. నిద్ర మెదడులో కొత్త కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. శరీరాన్ని ఒత్తిడి నుంచి రక్షిస్తుంది.

## టీడీపీలో వాసంశెట్టి దంపతుల చేరిక పట్ల హర్షం




**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

అంబాజీపేట మండల వైస్సార్సీపీ పార్టీ మాజీ అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు , మాజీ మార్కెట్ చైర్మన్ వాసంశెట్టి వరలక్ష్మి దంపతులు తెలుగుదేశం పార్టీలోకి రావడం శుభపరిణామం అని ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య అన్నారు. వారి రాకతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని రానున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అసెంబ్లీ అభ్యర్ధి గిడ్డి సత్యనారాయణ, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ తో పాటు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఘన విజయం సాధిస్తారని వక్కలంక బుల్లియ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## అయిదు రోజులు స్వామి వారి దేవాలయంలో అధ్యనోత్సవములు





**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 6. విశ్వం వాయిస్ న్యూస్.**

కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అయిదు రోజులు స్వామి వారి దేవాలయంలో అధ్యనోత్సవములు కార్యక్రమంలో భాగంగా చతుర్వేద పారాయణ ద్రవిడ వేదపారాయణం గరుడ వాహనం పై మరియు పల్లకి పై గ్రామోత్సవం చంగోళం పారాయణం నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ,మొదలగు కార్యమములు జరిగినవి అని కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# ఎండాకాలంలో పిల్లలు, పెద్దలు ఇవి తినండి..

## ఇలా తాగండి.. ఈ జాగ్రత్తలు తీసుకోండి

**విశ్వం వాయిస్ న్యూస్.** ఎండలు దంచుడు షురూ అయ్యింది. కొన్ని ఊర్లలో టెంపరేచర్ ఇప్పటికే 40 డిగ్రీలు దాటింది. ఇంకో రెండు వారాల్లో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

వాతావరణంలో మార్పులతో ఆరోగ్యం పాడయ్యే చాన్స్ ఉంటది. అందుకే సరైన లైఫ్ స్టైల్ ని పాటిస్తే ఈ సమ్మర్ను కూల్, హెల్దీగా గడపొచ్చు. ఆ జాగ్రత్తలు ఏంటో ఇప్పుడు చూద్దాం...

రిఫ్రెషింగ్

సాధారణంగా వేసవిలో శరీరంలోని మలినాలు చెమట రూపంలో బయటకు వచ్చేస్తాయి. కాబట్టి స్నానం చేయడం కంపల్సరీ. లేకుంటే ఇన్ఫెక్షన్లు వస్తాయి. వీలైతే రెండు పూటలా స్నానం చేయాలి. చర్మగ్రంథులపై పేరుకుపో యిన మురికి, వ్యర్థాలను 'స్క్రబ్బింగ్ పద్ధతి'లో బయటకు పంపొచ్చు. స్నానం చేసేప్పుడు సబ్బింగ్ కోసం బీరపీచు, కాటన్ రుమాలు, హ్యాండ్ టవల్స్ వంటివి వాడొచ్చు. అదే విధంగా తినే ముందు, తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడు క్కోవాలి. బస్సుల్లో ప్రయాణించేవాళ్లు శుభ్రత విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

ఎండాకాలం ఇంట్లోనే చల్లని ఫ్రూట్ జ్యూస్ లు ఇలా తయారు చేసుకోండి..!

**చర్మ సంరక్షణ**

చర్మంపై రంధ్రాలు మూసుకుపోయే స్కిన్ క్రీమ్స్ వాడకపోవడం ఉత్తమం. అవసరమైతే ప్రత్యేకించి దొరికే సన్ స్కిన్ లోషన్స్ వాడొచ్చు.

**నీరే ఆధారం**

వేసవిలో జలవనరులు ఎలా ఆవిరి అవుతాయో... అలానే శరీరంలోని నీటి శాతమూ తగ్గిపోతుం ది. దానిని భర్తీ చేసుకోకపోతే డీహైడ్రేషన్ కు లోనవుతాం. వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యలకు డి హైడ్రేషన్ ముఖ్యకారణం. అందుకే పొద్దున్న లేచి నప్పటి నుంచి కొద్ది కొద్దిగా మంచినీరు.. రోజంతా తీసుకుంటూ ఉండాలి. ప్రతి పావుగంట లేదా అరగంటకు ఒకసారి నీళ్లు తాగాలి. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కర్బూజ, బొప్పాయి వంటి పండ్లు తినటం మంచిది. పండ్ల రసాలు, మంచినీరు, కొబ్బరినీళ్లు, ఇంటిలో తయారుచే సుకున్న వెజిటబుల్ సూప్స్ వంటివి. వేసవిలో రోజంతా తప్పక తీ సుకోవాల్సిన హెల్త్ డ్రింక్స్. ఎలక్ట్రోల్ పౌడర్ వెంట పట్టుకెళ్ల మంచిది.

**ఇవి కూడా నేర్పించండి**

వేసవి సెలవులంటే.. పిల్లలతో ఎక్కువ సమయం గడిపేందుకు పేరెంట్స్ కి దొరికే అవకాశం. వాళ్లను సంతోష పెట్టడానికి ఇంతకంటే మంచి మార్గం ఉండదు. ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్ వంటి ఇతర నైపుణ్యాలని పెంపొందించుకునే అవకాశాలను ఇవ్వాలి. అదేవిధంగా వాళ్లను కొన్ని విషయాలు, బాధ్యతలను అలవర్చేందుకు ప్రయత్నించాలి. చిన్న చిన్న ఇంటిపనులు నేర్పించాలి. ఇంట్లో అవసరం లేని వస్తువులను, పుస్తకాలను తీసేయించి.. అవసరమైన వాళ్లకు డొనేట్ చేయించాలి. అలాగే మొక్కలను పెంచటం, కూరగాయలు కొనటానికి మీతో తీసుకువెళ్లడం వల్ల వాళ్లకి కొన్ని విషయాలు తెలుస్తాయి. పచ్చని ప్రకృతి ప్రాంతాల్లో విహారయాత్రలను ప్రణాళిక వేసుకుని, అమలు చేయాలి. ఇంటి పెద్దలతో, చుట్టాలతో కొంత సమయాన్ని గడిపేలా చూస్తే వాళ్లకు పోతుంది.

**డైట్ విషయంలో...**

వేసవిలో ఎటువంటి ఆహారం శరీరాని కి అవసరమో గుర్తించి ఆ డైట్ తినాలి. ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. సీజనల్ ఫ్రూట్స్ మెనూలో తప్పకుండా ఉండాలి. ఇవన్నీ మన శరీ దానికి వేసవిలో కావాల్సిన పోషణను ఇచ్చేవి. అదే విధంగా వేసవిలో వేపుళ్లు. మసాలా ఫుడ్ కు వీలైనంత దూరంగా ఉండాలి. నాన్ వెజ్ మితంగా తీసుకో వాలి. ఆవిరిపై ఉడికించిన కూరగాయ లు, పచ్చిగా లేదా సగం ఉడికించిన సలాడ్స్ తింటే ఆరోగ్యానికి మంచిది.

పిల్లలకు మాత్రం వేసవి అంటే సెలవులు. బాగా ఎంజాయ్ చేయడానికి ఒక మార్గం. అయితే సమ్మర్ హాలీడేస్ గురించి ఈ మధ్య ఒక అంతర్జాతీయ సంస్థ చేపట్టిన సర్వేలో " ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. పిల్లలు ఏడాది మొత్తంలో కంటే.. వేసవిలోనే మూడింతల బరువు పెరుగుతున్నారంట! దీనికి కారణం టైమ్ సెన్స్ లేకుండా ఫుడ్ తీసుకోవడం,









పోషక విలువలు లేని స్నాక్స్ అతిగా తినటం కారణం. అంతేకాదు ఫిజికల్ గేమ్స్ శరీరాన్ని కదిలించే ఆటలు) కాకుండా. వీడియో గేమ్స్, టీవీ షోలతో గడపటమే అని తేలింది. కాబట్టి, పిల్లల డైట్ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలి. అలాగే ఫిజికల్ యాక్టివిటీస్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

**కప్పేసుకోండి**

ఈ ఎండలో సూర్య కిరణాలు చర్మానికి అంత మంచివి కావు. ప్రయాణాల్లో తలకు, ముఖానికి క్లాత్ కట్టుకుని తిరగాలి. నూలు, లెనిన్ తో తయారు చేసిన వస్త్రాలు, వదులుగా ఉండి, లేత రంగుల దుస్తులు వేసుకోవాలి. ఉదయం పది గంటల తరువాత బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, మంచినీళ్లు వెంట తీసుకెళ్లాలి. యూవీ కిరణాలు కంటికి మంచివి కావు. అందుకే కూలింగ్ కళ్లద్దాలు మెయింటెయిన్ చేయాలి.

**ఇట్లా చెయ్యండి**

- విహారయాత్రలు, బయట తిరిగేటప్పుడు చెట్ల నీడలో నడవటం, అలసిపోతే సేద తీరటం చెయ్యాలి.
- మూగజీవాలకు నీళ్లు అందుబాటులో ఉంచాలి.
- ఏసీలను 25-27 డిగ్రీల మధ్యలో ఉంచాలి. దీనివల్ల బయట వాతావరణంలోకి వెళ్లాల్సి వచ్చినా తట్టుకోగలుగుతారు.
- అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయట తిరగకపోవడమే ఉత్తమం.
- బయటకు వెళ్లే ముందు మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం.. తాగడం వల్ల వడదెబ్బ తగలదు.

**వ్యాయామం**

మన శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో.. వ్యాయామం అంటే ముఖ్యం. అయితే వేసవిలో హెవీ ఎక్సర్ సైజులు అస్సలు మంచిది కాదు. నడక, యోగా, వాకింగ్, ఏరోబిక్స్, డ్యాన్స్ వంటి ఇండోర్ ఎక్సర్ సైజ్ లు చేయాలి. సాయంత్రం వేళల్లో గార్డెనింగ్, నడక.. ఇలాంటి అవుట్ డోర్ యాక్టివిటీస్ మంచిది. ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్ సైజ్ వంటివి ఏ సమయంలో అయినా చేసుకోవచ్చు. ఈ విధంగా చేయటం వలన శరీరం డీహైడ్రేషన్ కు గురికాదు.. అలసిపోదు.




## శ్రీవల్లి వయ్యారం

'పుష్ప' సినిమాలో రష్మిక అభినయం ఆకట్టుకుంది. నటిగా మంచి మార్కులు తెచ్చుకుంది. ఇప్పుడు పుష్ప-2 ది రూల్‌లో మరోసారి మెరవనుంది. అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు రష్మిక మందన్న పుట్టినరోజు సందర్భంగా పుష్ప - 2లో ఆమె పాత్ర గెటప్పు రివీల్ చేస్తూ ఓ పోస్టరు విడుదల చేశారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం టీ-జర్ విడుదల చేయనున్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు- ప్రకటించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

**ది గర్ల్ ఫ్రెండ్ ప్రత్యేక పోస్టర్**

రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్-టైన్‌మెంట్‌సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా నుంచి ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక సింపుల్ మేకోవర్ లో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ లో ఆమె కాలేజ్ స్టూడెంట్ గా నటిస్తున్నట్లు- పోస్టర్ ద్వారా తెలుస్తోంది. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షఉటింగ్ లో ఉంది.




## శ్రీముఖికి గోల్డెన్ ఛాన్స్..

బుల్లితెర యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. చాలా అందంగా ఉండటమే కాదు.. చలాకీతనంతో యువతను బాగా ఆకట్టుకుంది.. బుల్లితెరపై పలు షోలల్లో యాంకరింగ్ చేస్తూనే.. మరోవైపు సినిమాలు చేస్తూ బిజీగా ఉంది.. ఇక సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటుంది.. తన లేటెస్ట్ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ వచ్చింది.. ఆ ఫోటోలు క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. బుల్లితెర పై ఒక షోలో శ్రీముఖి కనిపించిందంటే సందడి మాములుగా ఉండదు.. ప్రతి పండక్కి శ్రీముఖి షో ఖచ్చితంగా ఉంటుంది.. యూత్ ఫ్యాన్ ఫాలోయింగ్ అమ్మడుకు ఎక్కువనే చెప్పాలి.. గతంలో శ్రీముఖి పలు సినిమాలలో కీలకమైన పాత్రలలో కూడా నటించింది. అయితే హీరోయిన్గా ట్రై చేసింది.. కానీ ఎందుకో సక్సెస్ అవ్వలేక పోయింది.. దాంతో మళ్లీ బుల్లితెరనే నమ్ముకుంది. అయితే తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతుంది..శ్రీముఖి ఓ పాన్ ఇండియా హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందని వార్తలు వినిపిస్తున్నాయి.. ఐకాన్ స్టార్ హీరో అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో ఓ సినిమా రాబోతుంది.. ఈ సినిమాలో శ్రీముఖి ఒక కీలకమైన పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం.. ఈ చిత్రంలో అల్లు అర్జున్ కి సిస్టర్ పాత్రలో శ్రీముఖి కనిపించబోతున్నట్లు ఇండస్ట్రీలో టాక్..

క్రీడా వాయిస్

## భారత హాకీ జట్టుకు తప్పని ఓటమి

### ఆస్ట్రేలియా చేతిలో 1-5గోల్స్‌తో చిత్తు



పెర్త్: పారిస్ ఒలింపిక్స్‌కు ముందు ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్‌లోనే భారత్ ఓటమిపాలైంది. పటిష్ట ఆస్ట్రేలియాతో పోరుకు సిద్ధమైన భారత్.. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో 1-5గోల్స్ తేడాతో ఆతిథ్య ఆసీస్ చేతిలో ఓడింది. ఆస్ట్రేలియా తరఫున బ్రాండ్(3వ ని.), విక్‌హామ్(20వ, 38వ ని.)లో రెండు గోల్స్ కొట్టారు. ఇక రింటల(37వ ని.), పెనాల్టీ స్ట్రోక్‌ను ఓజిల్వీ(57వ ని.)లో గోల్స్ చేశారు. భారత్ తరఫున ఏకైక గోల్‌ను గుర్జన్ సింగ్(47వ ని.)లో చేశాడు. ఆసీస్ ఆటగాళ్లు ప్రతి క్వార్టర్‌లోనూ భారత్‌పై ఆధిపత్యం సంపాదించారు. దీంతో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 0-1తో వెనుకబడింది. రెండో మ్యాచ్ ఏప్రిల్ 7(ఆది)న జరగనుంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ నాల్గవ, ఆస్ట్రేలియా ఐదవ స్థానాల్లో ఉన్నాయి.

## 3వ ర్యాంకర్‌కు విదిత్ చెక్- ప్రజ్ఞానందకు షాక్..



టరంటో: ఫిడే క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. శనివారం జరిగిన రెండోరౌండ్ పోటీలో ప్రజ్ఞానంద.. భారత్‌కే చెందిన గుకేశ్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ పోరుకు అర్హత సాధించేందుకు జరుగుతున్న ఈ పోటీలో భారత్‌నుంచి టాప్‌క్లాస్ గ్రాండ్‌మాస్టర్లు బరిలోకి దిగారు. ఇక విదిత్ గుజరాతి ప్రపంచ 3వ ర్యాంకర్ హికారు నకముర(%ాాా%)పై రెండోరౌండ్‌లో గెలిచాడు. కేవలం 29ఎత్తుల్లోనే విదిత్ టాప్‌ర్యాంక్ ఆటగానికి చెక్ పెట్టడం విశేషం. ఈ మ్యాచ్ కేవలం 47నిమిషాల్లోనే ముగిసింది. 2వ రౌండ్ ముగిసిన అనంతరం కరునా, గుకేశ్, నెపోంనెచ్చి, విదిత్ 1.5పాయింట్లతో టాప్‌లో ఉండగా.. అభసోవ్, ఫోజియా, నకముర, ప్రజ్ఞానంద 0.5పాయింట్‌తో ఆ తర్వాతి స్థానంలో ఉన్నారు. ఇక మహిళల విభాగంలో టాన్జోవీ, గోయక్చినియా 1.5పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. కోనేరు హంపి, సలీమోవా, లంగ్నో ఒక పాయింట్‌తో రెండోస్థానంలో కొనసాగుతున్నారు.

## కోహ్లీ కష్టం వృథా.. రాజస్థాన్‌కు మరో విజయం..

**సిక్స్ తో సెంచరీ పూర్తిచేసుకున్న బట్లర్... ఎదురులేని రాజస్థాన్**

**జైపూర్ లో రాజస్థాన్ రాయల్స్ ఐ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్**

**20 ఓవర్లలో 3 వికెట్లకు 183 పరుగులు చేసిన బెంగళూరు**

**19.1 ఓవర్లలో 4 వికెట్లకు 189 పరుగులు చేసి విజయభేరి మోగించిన రాజస్థాన్**

**58 బంతుల్లో 100 పరుగులు చేసిన బట్లర్**



ఐపీఎల్ తాజా సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఇవాళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 183 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ (113 నాటౌట్) సెంచరీ సాధించాడు. అయితే, లక్ష్యఛేదనలో రాజస్థాన్ రాయల్స్ అదరగొట్టింది. 19.1 ఓవర్లలో 4 వికెట్లకు 189 పరుగులు చేసి విజయభేరి మోగించింది. రాజస్థాన్ ఇన్నింగ్స్ లో ఓపెనర్ జోస్ బట్లర్ అద్భుత సెంచరీతో మెరిశాడు. బట్లర్ కేవలం 58 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. బట్లర్ చివరలో ఓ సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకోవడం విశేషం. బట్లర్ 94 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా... రాజస్థాన్ స్కోరు 183 పరుగులు. ఇంకొక్క పరుగు చేస్తే రాజస్థాన్ గెలుస్తుందనగా, బెంగళూరు బౌలర్ కామెరాన్ గ్రీన్ విసిరిన బంతిని బట్లర్ సిక్స్ గా మలిచాడు. ఐపీఎల్ లో బట్లర్ కు ఇది 100వ మ్యాచ్ కాగా, సెంచరీతో చిరస్మరణీయం చేసుకున్నాడు. అంతకుముందు, బట్లర్ కు కెప్టెన్ సంజూ శాంసన్ నుంచి చక్కని సహకారం లభించింది. సంజూ శాంసన్ 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులతో 69 పరుగులు చేశాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వైఫల్యాల పరంపర ఈ మ్యాచ్ లోనూ కొనసాగింది. ఇవాళ రెండు బంతులాడిన జైస్వాల్ (0) డకౌట్ అయ్యాడు. రియాన్ పరాగ్ (4), ధ్రువ్ జురెల్ (2) నిరాశపరిచారు. హెట్మెయర్ 6 బంతుల్లో 2 ఫోర్లతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆర్సీబీ బౌలర్లలో రీస్ టాప్లే 2, యశ్ దయాళ్ 1, సిరాజ్ 1 వికెట్ తీశారు.

## సింగిల్స్ విజేత అనుపమ, తరణ్

### కజకిస్తాన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్



అస్టనా(కజకిస్తాన్): కజకిస్తాన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సింగిల్స్ టైటిళ్లను భారత్‌కు చెందిన అనుపమ ఉపాధ్యాయ, ఎం. తరుణ్ చేజిక్కించుకున్నారు. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మాజీ జూనియర్ ప్రపంచనంబర్ వన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ అనుపమ 21-15, 21-16తో కేవలం 41వ నిమిషాల్లోనే ఇషారాణి బరూ(తజకిస్తాన్)ను చిత్తుచేసింది. హర్యానాకు చెందిన అనుపమ.. ప్రత్యర్థికి ఏ సెట్‌లోనూ పుంజుకొనే అవకాశమివ్వలేదు. ఇక పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఎం. తరుణ్ 21-10, 21-19తో మలేషియాకు చెందిన సూంగ్-జూ-వెన్‌ను చిత్తుచేశాడు. 2022 ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కే చెందిన గగన్‌ను చిత్తుచేసి తరుణ్ తొలిసారి టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com